పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# మాజీ మంత్రి కురసాల కన్నబాబు ను పరామర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి.



**మండపేట. పెన్ పవర్.ఆగస్టు 20** :పితృవియోగంతో బాధపడుతున్న ఉత్తరాంధ్ర జిల్లాల వైయస్ఆర్‌సీపీ రీజినల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి కురసాల కన్నబాబు ను మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి కాకినాడ లోని ఆయన స్వగృహంలో బుధవారం కలిసి పరామర్శించారు.ఆయన తండ్రి కురసాల సత్యనారాయణ మృతి పట్ల ఆమె దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.అనంతరం కురసాల సత్యనారాయణ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట కౌన్సిలర్ మందపల్లి రవి కుమార్,వైస్సార్సీపీ నాయకులు సాధనాల శివ భగవాన్ తదితరులు ఉన్నారు.

# పెద్దాపురం పర్యటనకు సీఎం చంద్రబాబు సిద్ధం





### ఏర్పాట్లు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశాలు

**కాకినాడ స్టాఫ్ రిపోర్టర్,, పెన్ పవర్,ఆగస్టు 20:**స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 23న పెద్దాపురం పర్యటనకు రానున్న నేపథ్యంలో జిల్లా అధికారులు ఏర్పాట్లను వేగవంతం చేస్తున్నారు.జిల్లా కలెక్టర్ షణ్మోహన్ బుధవారం జిల్లా ఎస్పీ బిందు మాధవ్, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, రెవిన్యూ, పోలీస్, మున్సిపల్ కార్పొరేషన్, రోడ్డు భవనాలు తదితర శాఖల అధికారులతో కలిసి పర్యటన ఏర్పాట్లను సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ హెలిప్యాడ్, ప్రజా వేదిక, పీ4 సమావేశ ప్రదేశాలు, వసతి గృహాలు వంటి ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.పెద్దాపురం–జి.రాగంపేట రోడ్డులోని హెలిప్యాడ్, హెలిప్యాడ్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలం, కొండయ్య పేటలోని గృహాలు, సమలకోట ఆంజనేయస్వామి విగ్రహం వద్ద పూర్ణ కళ్యాణ మండపం వంటి ప్రదేశాలను కూడా పరిశీలించారు.కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ, “ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తిచేయాలి. ఏ అంశంలోనూ లోపం ఉండకూడదు” అని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ పర్యటన పరిశీలనలో మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజా, ఆర్డీవో కె.శ్రీరమణి, ఎస్పీ ఎస్.శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి, డీఎస్పీ శ్రీహరి రాజు తదితరులు పాల్గొన్నారు.







# వరదలు వర్షాల తో అధికారులు అప్రమత్తం గా ఉండాలి

## జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 20:** భారీ వర్షాలు,గోదావరి వరదలు నేపథ్యంలో ఏటిగట్లు అక్విడెక్కులు పటిష్టతపై ప్రత్యేక దృష్టి సారించాలని జలవనరుల ఇంజనీర్లను జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు.బుధవారం మండల పరిధిలోని అన్నం పల్లి అక్విడెక్ట్ వరద స్టోరేజ్ రూము సందర్శించి ఇసుక బస్తాలు ఇతర మెటీరియల్ నిల్వలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి వరదలు భారీ వర్షాలు మూలంగా ప్రతి అధికారి అప్రమత్తతతో వ్యవహరిస్తూ ఎక్కడ ఎటువంటి నష్టం వాటిల్లకుండా ముందస్తు జాగ్రత్త చర్యలను మెలకువలను పాటించాలని స్పష్టం చేశారు.అక్విడెక్టులు పటిష్టతపై చేపడుతున్న రక్షణ చర్యలు ఆరాతీసి ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి సంబంధిత ఇంజనీర్లను తెలుసుకున్నారు.స్థానికంగా పరిశీలనలో గమనించిన అంశాలపై పలు ఆదేశాలు జారీ చేసి వాటిని కూడా బలోపేతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిశాంతి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు ఎస్. మధుసూదన్,జల వనరు ల శాఖ ఇంజనీర్లు వెంకటేశ్వరరావు, మల్లికార్జున రావు తాసిల్దార్ సుభాష్, పాల్గొన్నారు.

# సిపిఎస్ రదు-ఓపిఎస్ అమలు కోసం

**25న విజయవాడలో మహా ధర్నా: డీఎస్సీ 2003 టీచర్స్ ఫోరం**



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్ ఆగస్టు 20** :జిల్లా పరిషత్ హైస్కూల్‌లో బుధవారం డీఎస్సీ 2003 టీచర్స్ ఫోరం, ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మెమో 57 ప్రకారం డీఎస్సీ 2003 ఉపాధ్యాయులు, ఉద్యోగులకు సిపిఎస్ రద్దు చేసి, ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాల్సిందిగా డిమాండ్ చేశారు.
దేశంలోని 16 రాష్ట్రాలు ఇప్పటికే సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ విధానం అమలు చేస్తుండగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం మెమో 57 అమలు చేస్తామని చెప్పి గత ఐదేళ్లుగా కాలయాపన చేస్తూ ఉపాధ్యాయులను తీవ్ర నిరాశకు గురి చేస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.
ఈ పరిస్థితులకు నిరసనగా ఈ నెల 25న విజయవాడ అలంకార్ సెంటర్‌లోని ధర్నాచౌక్ వద్ద మహా ధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ మహా ధర్నాకు సూచికగా పోస్టర్ ఆవిష్కరణ చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో డీఎస్సీ 2003 టీచర్స్ ఫోరం రాష్ట్ర నాయకులు, యూటీఎఫ్ నాయకులు, వివిధ సంఘాల బాధ్యులు పాల్గొని మద్దతు ప్రకటించారు.

# ఏపీ నిట్‌లో బీటెక్ విద్యార్థుల ధ్రువపత్రాల పరిశీలన ప్రారంభం





### సందడి వాతావరణంలో అడ్మిషన్లు

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్ ఆగస్టు 20** :నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఏపీ నిట్)లో బీటెక్ ప్రథమ సంవత్సరం విద్యార్థుల ధ్రువపత్రాల పరిశీలన కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది.
మొత్తం 8 కోర్సుల్లో 484 సీట్లను నిర్వహిస్తున్న ఈ సంస్థలో 50 శాతం సీట్లు రాష్ట్ర విద్యార్థులతోను, మిగిలిన సీట్లు ఇతర రాష్ట్రాల విద్యార్థులతోను జోసా, సి–సాబ్ కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేస్తున్నారు.
2025–26 విద్యా సంవత్సరానికి సంబంధించిన కౌన్సెలింగ్ ప్రక్రియ పూర్తి కాగా, తాజాగా అలాట్మెంట్ పొందిన విద్యార్థులు కుటుంబ సభ్యులతో కలిసి ఏపీ నిట్ ప్రాంగణానికి తరలివచ్చి, రవీంద్ర కళా భారతిలో ఏర్పాటు చేసిన కేంద్రంలో ధ్రువపత్రాల పరిశీలన పూర్తి చేసుకుంటూ ఫీజులు చెల్లించి అడ్మిషన్లు పొందుతున్నారు. ఈ కార్యక్రమం ఈ నెల 23 వరకు కొనసాగనుంది.
మొదటి రోజు 86 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందగా, ఆమ్లాన్ , వెంకట సాయి తేజ, తేజశ్విని అనే ముగ్గురు విద్యార్థులకు డీన్ అకడమిక్ డాక్టర్ ఎన్. జయరామ్, డీన్ డాక్టర్ కే. హిమ బిందు అడ్మిషన్ లెటర్లను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రాంగణానికి తరలివచ్చి సందడిని నింపారు.
విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు డీన్ డాక్టర్ జయరామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మిషన్ల అధికారి డాక్టర్ జే. కృష్ణమూర్తి, అసోసియేట్ డీన్ లు డాక్టర్ ఆర్. సునీల్ కుమార్, డాక్టర్ కృష్ణ చైతన్యతో పాటు పలువురు ఆచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత.

**కమీషనర్ టివి రంగారావు.**



**మండపేట. పెన్ పవర్.ఆగస్టు 20** :పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరీ బాధ్యత అని మండపేట పుర పాలక సంఘం కమిషనర్ టివి రంగారావు పేర్కొన్నారు.మండపేట లో దోమల నివారణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.మండపేట పురపాలక సంఘ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, మున్సిపల్ కమిషనర్ టి.వి. రంగారావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా టౌన్ పరిధిలో వార్డులలో దోమల నివారణ కోసం దోమల పిచికారీ మందులు స్ప్రేయింగ్ చేశారు. మున్సిపల్ మేనేజర్ బి. రవి కిరణ్, శానిటరీ ఇన్స్పెక్టర్ ముత్యాల సత్తిరాజు ఆధ్వర్యంలో పట్టణంలో దోమల నివారణ చర్యలకై డ్రైడే–ఫ్రైడే కార్యక్రమాలు నిర్వహించారు. నీరు నిల్వ ఉండే ప్రాంతాలలో ఎప్పటికప్పుడు శుభ్రం చేయించారు . ప్రతి ఇంటి వద్ద పూలకుండీలు వాడేసిన కొబ్బరి బొండాలు, రీఫ్రిజిరేటర్లు పాత టైర్లలో నీరు నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. తడి చెత్త, పొడి చెత్త విడదీసి పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని కోరారు. ప్లాస్టిక్ బదులుగా పునర్వినియోగం చెందే వస్తువులను ఉపయోగించాలన్నారు. మున్సిపల్ కార్యాలయం నుండి ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వార్డు శానిటేషన్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు, వార్డు హెల్త్ సెక్రటరీలు, పబ్లిక్ హెల్త్ వర్కర్లు పాల్గొన్నారు.

# సతీష్ రాజుని పరామర్శించిన ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 20** :ఇటీవల ఆలమూరు మండలంలో జరిగిన రైతు సంబరాలు సభలో ప్రమాదవశాత్తు గాయపడి కాకినాడ వినోదయ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు సతీష్ రాజు ని ,అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు,రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి దంతులూరి వాసు రాజు,పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# కమలంపాలెం జంక్షన్ వద్ద వాహన తనిఖీలు...







- ఎం.వి. యాక్ట్ చట్టంపై వాహనదారులకు అవగాహన..
- హెల్మెట్,సీటు బెల్ట్ వినియోగంపై ప్రత్యేక దృష్టి...
- మైనర్లకు వాహనాల నిషేధం, మద్యం సేవించి వాహనం నడపరాదు...
- ప్రజల భద్రత కోసం తరచూ తనిఖీలు కొనసాగుతాయని ఎస్సై షరీఫ్ వెల్లడి..

**దేవీపట్నం,పెన్ పవర్,ఆగస్టు20:**దేవీపట్నం మండలంలోని కమలంపాలెం జంక్షన్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలు దేవీపట్నం ఎస్సై షరీఫ్ ఆధ్వర్యంలో జరిగాయి.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని,వాహన నడిపేటప్పుడు చట్టాలను అతిక్రమిస్తే ఎం.వి. యాక్ట్ (మోటార్ వాహన చట్టం) ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎస్సై షరీఫ్ వాహనదారులకు హెల్మెట్,సీటు బెల్ట్ వినియోగం,వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్,ఇన్సూరెన్స్,కాలుష్య నియంత్రణ సర్టిఫికెట్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ప్రజల ప్రాణ భద్రత కోసం నిబంధనలు అమలులో ఉన్నాయని,వాటిని పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.అలాగే మద్యం సేవించి వాహనాలు నడపరాదు,మైనర్లు బైక్‌లు,కార్లు నడపకూడదని వాహనదారులకు సూచించారు.యాత్రికులు,విద్యార్థులు,సాధారణ ప్రజల భద్రత కోసం ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఎస్సై షరీఫ్ తెలిపారు.

## జమాల్ ఖాన్‌ను సన్మానించిన జర్నలిస్టులు




**చింతూరు, పెన్ పవర్, ఆగస్టు 20:**ఏపీయూడబ్ల్యూజే జర్నలిస్ట్ యూనియన్ 69వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చింతూరు ప్రాంతంలోని జర్నలిస్టులు బుధవారం ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్‌ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఆపదలో ఉన్నవారికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ, విపత్తులు సంభవించిన ప్రతీసారి సహాయక చర్యలతో ముందుకు వస్తున్న జమాల్ ఖాన్ సేవలను జర్నలిస్టులు కొనియాడారు. అగ్ని బాధితులు, తుఫానులో ఇళ్లు కోల్పోయిన వారు, వరద ప్రభావితులు, రవాణా కష్టాల్లో ఇరుక్కున్న డ్రైవర్లకు స్వయంగా భోజనాలు సిద్ధం చేసి అన్నదానం చేయడం ద్వారా ఆయన సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే డివిజన్ అధ్యక్షులు మాసినేని చంద్రశేఖర్, చదలవాడ విజయ్ కుమార్, షేక్ రియాజ్, ఎం.డి. షౌకత్ అలీ, బెజవాడ నరేష్ కుమార్, కొడమంచిలి జీవన్ కుమార్, తమ్మినేడి రామారావు, బెజ్జంకి శ్రీనివాస్, ఈశ్వర చారి, రాచూరి చంద్రశేఖర్, షేక్ షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై పోలీసుల దాడి- ఏడుగురు అరెస్ట్



**ఆత్రేయపురం పెన్ పవర్ ఆగస్టు 20:** మండల కేంద్రం అయిన ఆత్రేయపురం గ్రామ శివారులో బుధవారం పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేశారు. ఎస్ఐ ఎస్. రాము తన సిబ్బందితో కలిసి ఆకస్మికంగా దాడి చేసి అక్కడ పేకాటలో మునిగిపోయిన ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారివద్ద నుండి రూ.6,200 నగదు స్వాధీనం చేసుకున్నారు.అక్రమ కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కేసు నమోదు చేసి, మరిన్ని విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి అక్రమ పేకాట శిబిరాలపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు హెచ్చరించారు.

# ఆదివాసీ ఆవాజ్ శిక్షణకు వేక లెనిన్ ఎంపిక

**చింతూరు, పెన్ పవర్, ఆగస్టు 20:**చింతూరుకు చెందిన వేక లెనిన్ ఈ నెల 21 నుంచి 26 వరకు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం జస్పూర్‌లో జరుగనున్న ఆదివాసీ ఆవాజ్ సామాజిక మాధ్యమ శిక్షణ కార్యక్రమంకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వేక లెనిన్ మాట్లాడుతూ, భారతదేశంలోని ఆదివాసీలు, గిరిజనుల గొంతుకను బలపరచడం, వారి సాంప్రదాయాలు, సంస్కృతిని పరిరక్షించడం, గిరిజనులపై జరుగుతున్న నిర్బంధాలు, అన్యాయాలను వెలుగులోకి తేవడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ శిక్షణలో భాగంగా ప్రామాణికమైన, నాణ్యమైన వీడియోలను రూపొందించే నైపుణ్యాలు అందిస్తారని చెప్పారు. ఆకర్షణీయంగా, సమాచారపరంగా, దృశ్యపరంగా ప్రభావవంతంగా ఉండే వీడియోలను ఎలా చిత్రీకరించాలి, సవరించాలి,



## బురదమయంగా మారిన రహదారి పై వరి నాట్లు వేస్తున్న గ్రామస్తులు.

**ఎటపాక, పెన్ పవర్ ,ఆగస్టు 20:**
అల్లూరి జిల్లా ఎటపాక మండల పరిధిలోని కృష్ణవరం గ్రామపంచాయతీ చింతలచెరువు గ్రామంలో నడవడానికి వీలు లేకుండా బురదతో ఉన్న రోడ్లపై గ్రామస్తులు నరకయాతన పడుతున్నామని, ఎన్నో ఏళ్లుగా ఈ సమస్య ఇదేవిధంగా ఉందని ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ మా రోడ్డు రాత మారటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,ఎన్నిసార్లు ప్రభుత్వ అధికారులకు విన్నవించుకున్న ఫలితం ఉండడం లేదని, ఓట్ల మయంలో ప్రజాప్రతినిధులు వచ్చి ఓట్లు అడిగి పబ్బం కడుక్కోవడం తప్ప మా రోడ్డు వేయడానికి ఎందుకు ముందుకు రావటం లేదని ప్రశ్నించారు, ఇకనైనా అధికారులు స్పందించి మా రోడ్డుకి సిసి రోడ్డు మంజూరు చేయాలని లేనియెడల పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని అన్నారు,విసిగిపోయిన గ్రామస్తులు బురదతో ఉన్న రోడ్ల పైన వరునట్లు వేసి వినుత్న నిరసనను తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కాకా ప్రసాద్, కాక పుత్తమ్మ, కాకా సత్తెమ్మ, కారం సుజాత, కారం కన్నయ్య, కుంజ రామ గ్రామస్తులు పాల్గొన్నారు.



# అమలాపురం లో రాజీవ్ గాంధీ జయంతి

**అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 20** :భారతరత్న స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81 వ జయంతిని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అయితా బత్తుల సుభాషిణి ఆధ్వర్యంలో అమలాపురం నల్ల వంతెన వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .

దేశంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రవేశపెట్టి దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించారు.

దేశంలో పేదరిక నిర్మూలన కోసం విశేషమైన కృషి చేశారు . వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి వ్యవసాయ రంగాన్ని ఆధునీకరణ చేశారు .

73 ,74 రాజ్యాంగ సవరణ ద్వారా దేశంలో ఉన్నటువంటి పంచాయతీ రాజ్ నేరుగా పంచాయతీలకే చేరేటట్లు చట్టాలను తీసుకువచ్చి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత రాజీవ్ గాంధీదే అని వక్తలు కొనియాడారు .

ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు యార్లగడ్డ రవీంద్ర పట్టణ ఉపాధ్యాయక్షులు పేరి శర్మ
రూరల్ మండల అధ్యక్షులు ఏలేశ్వరపు రాధాకృష్ణ



మెహబూబా షకీలా,జిల్లా ప్రధాన కార్యదర్శి వస్కా బాబు, సుగ్గ ప్రసాద్ ,ఈతకోట సోమరాజు ,పట్టణ కార్యదర్శి ముల్లేటి వెంకటేశ్వరరావు, అయితాబత్తుల కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఉపాధి కల్పించి గ్రామాన్ని అభివృద్ధి చేయాలి



**– రవ్వ ప్లాంట్ బంద్ నిర్వహించి గ్రామస్తుల ధర్నా**

**అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 20 :**ఎస్ యానం గ్రామంలో వేదాంత ఆయిల్ కంపెనీ గ్రామ ప్రజల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని నిరుద్యోగులకు ఉపాధి కల్పించకుండా గ్రామాన్ని అభివృద్ధి చేయకుండా చేస్తున్న అలసత్వానికి నిరసనగా బుధవారం రవ్వ ప్లాంట్ బంద్ నిర్వహించి కార్మికులను ప్లాంట్లకు వెళ్ళనీయకుండా అడ్డుకొని తెల్లవారిజము నాలుగు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు గ్రామస్తులు ధర్నా నిర్వహించారు గతంలో అనేక సందర్భాలలో అధికారుల సమక్షంలో గ్రామ ప్రజలకు వేదాంత అధికారులు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు హామీలు అమలు చేయకుండా వాటిని తుంగలో తొక్కి గ్రామస్తులను మోసం చేస్తుందని ఆరోపించారు. గ్రామంలో ఉన్న నిరుద్యోగులకు ఉపాధి కల్పించకుండా ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులను దిగుమతి చేసుకుంటున్నారని దీనివలన గ్రామంలో ఉపాధి లేక నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వేదాంత అధికారులు గ్రామస్తుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే విధంగా ప్రభుత్వ అధికారుల సమక్షంలో చర్చల జరపాలని, గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు ప్లాంట్ పరిపాలన అధికారి సోమన్ దేవ్ ఆందోళన చేస్తున్న గ్రామస్తులు వద్దకు వచ్చి అమలాపురం ఆర్డీవో మాధవి, శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు తో చరవాణి లో మాట్లాడారు ఈనెల 28వ తేదీన వేదాంత ఉన్నత స్థాయి అధికారులు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ అధికారుల సమక్షంలో చర్చలు జరిపి ఎస్ యానం గ్రామస్తుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు ఈ కార్యక్రమంలో అయితా బత్తుల రాజశేఖర్ రేవు తిరుపతిరావు దంగేటి చిట్టిబాబు పులి శెట్టి దొరబాబు లంకే భీమరాజు పలచోళ్ళ పద్మనాభం కాంద్రేగుల ఏడుకొండలు ఉండ్రు సామ్యూల్ రేవు రాజేష్ ఉడుము కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## పాల కొయ్య ముహూర్తంతో వినాయక పని కార్యక్రమాలు ప్రారంభం



**ఎటపాక, పెన్ పవర్, ఆగస్టు 20:**అల్లూరు జిల్లా ఎటపాక మండల పరిధిలోని నెల్లిపాక గ్రామం ఎస్సీ కాలనీలో మంగళవారం గణపతి ఉత్సవాలలో భాగంగా పాలకొయ్యతో ముహూర్త స్తంభం నాటి వినాయక ఉత్సవ వేడుకలకు శ్రీకారం చుట్టారు ఎస్సీ కాలనీ యువత, ఈ కాలనీవాసులు గత కొన్ని సంవత్సరాలుగా కాలనీలో వినాయక ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ స్వామివారికి దీప ధూప నైవేద్యాలతో పూజలు చేస్తారు, అందులో భాగంగా మంగళవారం పాలకొయ్యతో ముహూర్తాన్ని ప్రారంభించి కార్యక్రమాలను మొదలుపెట్టారు, ఈ కార్యక్రమంలో వినాయక ఉత్సవ కమిటీ రాయల.ఈశ్వరరావు, మందా.సింహాద్రి ,గద్దల. నవీన్, మందా.అఖిల్,మందా.సాయి కిరణ్, గొడ్ల.మనోజ్ కుమార్, మందా.రాజేష్, గొడ్ల వసంత్ కుమార్, శ్రీకాంత్, ఇసంపల్లి బ్రదర్స్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నిత్యావసర వస్తువులు పంపిణీ

**అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 20** :నియోజకవర్గంలోని ఉప్పలగుప్తం మండలం, గోపవరం గ్రామం లో, కొంతకాలం క్రితం ఒక వ్యక్తికి బ్రెయిన్ కి సంబంధించి ఆపరేషన్ చేయించుకుని ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాడని, అదే గ్రామానికి చెందిన ఆకుల రామారావు ద్వారా తెలుసుకున్న సూరపురెడ్డి సురేష్, ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న విలసవిల్లి గ్రామానికి చెందిన జనసేన పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు అత్తిలి రాము పుట్టినరోజు సందర్భంగా అతని సహకారంతో 2000 రూపాయలు విలువైన నిత్యవసర వస్తువులు కూటమి ప్రభుత్వ నాయకుల చేతుల మీదుగా ఇవ్వటం జరిగింది.దీనికిగాను అతను, రాము కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ సాకా రాంబాబు,ఆకుల శ్రీను, అరిగెల శ్రీను, ఆకుల భీమేష్ , ఆకుల బాబి పాల్గొన్నారు.

# చించినాడ బ్రిడ్జి మరమ్మత్తు పనులు మరో మూడు రోజులు



జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్

**అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 20:** చించినాడ వంతెన 216 జాతీయ రహదారి మరమ్మత్తు పనుల నిమిత్తం మరో మూడు రోజులపాటు వంతెన పై పూర్తిగా రాకపోకలను నిలుపుదల చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. చించినాడ వంతెన వద్ద మరమ్మతు పనులు బేరింగ్ రీప్లేస్మెంట్ పనుల కోసం ట్రాఫిక్ నియంత్రణ కొరకు (బ్లాకు) ఈనెల 21వ తేదీ 22వ తేదీ 23 వ తేదీ వరుసగా మూడు రోజులు ఉదయం 10:00 నుండి రాత్రి 08:00 వరకు పొడిగించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.కావున చించినాడ 216 జాతీయ రహదారి వెంబడి పర్య టించే వాహనదారులు ఈ విషయాన్ని గమనించి పూర్తిగా సహకరిస్తూ ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వారి గమ్యస్థా నాలకు చేరుకోవాలని ఆయన ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# కరెంటు వైర్లు పై ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని..

- సమస్యను తెలియజేసిన టిడిపి నాయకులు ఉండేటి.రమేష్ కణితి.మధు, వెంకన్న





**ఎటపాక ,పెన్ పవర్,ఆగస్టు 20:**అల్లూరి జిల్లా ఎటపాక మండల లక్ష్మీపురం గ్రామ పంచాయతీ పరిధిలోని కరెంటు వైర్ల పై చెట్లు కొమ్మలు తాగటంతో కరెంటు సమస్య ఏర్పడుతుంది, అనే విషయాన్ని పంచాయితీ కమిటీ సభ్యుడు ఉండేటి రమేష్, ఎస్ టి సెల్ మండల అధ్యక్షుడు కణితి. మధు, ఉండేటి వెంకన్న గ్రామస్తులు మంగళవారం విద్యుత్ శాఖ అధికారికి తెలియజేశారు, విద్యుత్ శాఖ అధికారి సుధీర్ బాబు స్పందించి ఈ రెండు మూడు రోజులలో లక్ష్మీపురం పంచాయతీ పరిధిలో విద్యుత్ వైర్లపై ఆనుతున్న చెట్ల కొమ్మలను తొలగించి విద్యుత్ అంతరాయం లేకుండా సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు, అదేవిధంగా పట్టుచీర గ్రామంలో త్రీఫేస్ లైన్ కరెంట్ ఏర్పాటుకు పరిశీలన చేశారు, హామీ ఇచ్చిన ఎలక్ట్రికల్ ఏఈ కి లక్ష్మీపురం పంచాయతీ తెలుగుదేశం పార్టీ కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ జేఈ పరుశురాం, లక్ష్మీపురం పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు భూపతిరావు,మోహన్ రావు సత్యం, చింటూ,కర్లపూడి ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం పింఛన్లు తొలగించడంపైనిర్ణయం సవరించుకోవాలి.

సల్మాన్ హుస్సేన్.



**మండపేట. పెన్ పవర్ ఆగస్టు 20:**ప్రభుత్వం హడావిడి గా పీకేసిన పింఛన్లు దానికి పెట్టిన రూల్స్ ప్రభుత్వం కి చెడ్డ పేరు వస్తుందనీ టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సల్మాన్ హుస్సేన్ అన్నారు.

ప్రభుత్వం పింఛన్లు పికివేత పై నిర్ణయం సవరించుకోవాలన్నారు.

దీనిపై ప్రతిపక్షాలకి ఆయుధాలు ఇచ్చినట్లు ఉందన్నారు. పింఛన్లు మీద బతికే అభాగ్యులు ఆర్తనాదాలు ప్రభుత్వం కి మంచిది కాదన్నారు.

ఈ వయసులో వారిని హాస్పిటల్ చుట్టూ ఆఫీస్ లు చుట్టు తిప్పడం భావ్యం కాదన్నారు. పెద్ద మనసు చేసుకుని అభాగ్యులు కి భరోసా గా ఉండాలని కోరారు అనర్హులు పింఛన్లు తీసుకుంటున్నారని భావిస్తే తీసేయ్యడం భావ్యమే గాని ఇంత హడావుడి గా తీసేసి వారిని తిరిగి ఆఫీసులు హాస్పిటల్ లు చుట్టూ తిప్పడం భావ్యం కాదన్నారు. వెరిఫికేషన్ చేసిన డాక్టర్ లు చాలామంది కి అసలు చూడకుండానే పంపివేశరని పింఛను బాధితులు చాలామంది ఆరోపణ చేస్తున్నారని పేర్కొన్నారు. పింఛన్లు షరతులు సులభతరం చేయాలన్నారు. మనవతాదృక్పదం తో ఆలోచించి పింఛను లు తీసుకునే అభాగ్యులు పై కరుణ చూపాలని కోరారు.

సూపర్ సిక్స్ హామీలు సక్సెస్ గా అమలు చేసి ప్రజల్లో మంచి ప్రభుత్వం మంచి వాతావరణం ఏర్పడిన తరుణంలో పింఛను పికివేత ప్రభుత్వం కి మైనస్ అవుతుందన్నారు.

# గత 5 సంవత్సరాలుగా ఎస్సీ కార్పొరేషన్ నిర్వీర్యమైంది





అధ్యక్షులు పెదపూడి విజయ్ కుమార్

**అమలాపురం ఆగస్టు 20:** షెడ్యూల్ కులాల సహకార సంఘాలకు నూతన జవసత్వాలు తీసుకుని వచ్చేందుకు కూటమి ప్రభుత్వం ముందడుగు వేసిందని రాష్ట్ర మాల సంక్షేమ సహకార సంఘం అధ్యక్షులు పెదపూడి విజయ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సంఘ ప్రతినిధులు అధికారులతో సమావేశం నిర్వహించి సూచనలు సలహాలు స్వీకరించారు. అనంతరం అంబాజీపేట గ్రామంలో షాపింగ్ కాంప్లెక్స్ ను క్షేత్ర స్థాయిలో పరిశీలించి తదుపరి పంచాయతీరాజ్ అతిథి గృహం నందు పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్ట బోవు భవిష్య కార్యాచరణ ప్రణాళికలను గూర్చి విశదీకరించారు.గత ఐదు సంవత్సరాలుగా ఎస్సీ కార్పొరేషన్ పూర్తిగా నిర్వీర్యమైందని నూతన జవసత్వాలను తీసుకొ చ్చేనే దిశగా కూటమి ప్రభుత్వం దళితుల డిమాండ్కు అనుగుణంగా కార్పొరేషన్ ద్వారా తొలి విడతలోనే రూ 340 కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు తద్వారా ఎస్సీ యువత లో ఆర్థిక అక్షరాస్యత ఆర్థిక సపోర్టు కు చర్యలు తీసు కుంటూ స్వర్ణాంధ్ర 2047 నాటికి ప్రతి కుటుంబంలో ఒక వ్యాపారవేత్త ఒక పారిశ్రామికవేత్త ఉండాలనే సంకల్పానికి నిదర్శనంగా మాల యువతను వ్యాపారవేత్త పారిశ్రామికవేత్తగాను ప్రోత్స హించేందుకు బలమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. తద్వారా లాభదాయకమైన వ్యాపార వేత్తగా ఎదిగేందుకు ఇంకిమ్బేషన్ సెంటర్ ను ఏర్పాటు చేసి అన్ని విధాలా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నట్లు వెల్లడించారు. అర్హులైన వారికి రాయితీతో కూడిన రుణాలు మంజూరు చేస్తూ ముందడుగు వేస్తున్నట్లు తెలిపారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ విభాగం ద్వారా స్థానికంగా సిరిపల్లిలో 30 మంది మహిళలకు స్వయం ఉపాధిని కల్పించే దిశగా టైలరింగ్ లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా 330 మందికి టైలరింగ్ లో శిక్షణ మరియు17 ట్రేడులలో 2వేల మందికి మూడు కోట్లతో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా వ్యాపార పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నారు ఎస్సీల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. చిన్న చిన్న వ్యాపారాలు దగ్గర నుండి పెద్ద వ్యాపారవేత్తలుగా స్వయం ఉపాధి దిశగా కార్యా చరణ ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులు ఆకాంక్ష లకు అనుగుణంగా రాబో యే రోజులలో రుణాల పరిధిని పెంచుతు, సబ్సిడీలతో యూనిట్ల మంజూరుకు కృషిచేస్తామన్నారు. మాలల అవసరాలు ,ఆకాంక్షలు తెలుసుకొని వారి ఆర్థిక ప్రగతికి కార్యాచరణ రూపొందిస్తా మన్నారు. కార్పొరేషన్ ఆర్థిక సహాయ కార్యక్రమాలను పునరుద్ధరిస్తామని వెల్లడించారు. ఎస్సీల ఆత్మగౌరవానికి భంగం కలగకుండా వారిపై జరుగుతున్న దాడుల పట్ల వెంటనే స్పందిస్తూ బలమైన ప్రతిస్పందన కల్పించి ప్రభుత్వం నిబద్ధతను చాటుకుంటుందన్నారు. యువతకు శిక్షణ ద్వారా అర్హత సర్టిఫికెట్లు పొంది రాయితీలతో కూడిన యూనిట్ల స్థాపనకు ముందుకు రావా లన్నారు ఎస్సీల కు ఆర్థిక సపోర్టును అందించి బలమైన పునాదిని వేసేందుకు వ్యాపార పరిజ్ఞానాన్ని అందిస్తున్నామన్నారు.ఈఅవ కాశాలను సద్వినియోగం చేసుకొని సమాజంలో ఉన్నతంగా జీవించేందుకు ప్రభుత్వం సంకల్పించిందన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు చెల్లి అశోక కుమార్ ,మద్దా మని కొల్లా బత్తుల అప్పా రావు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సత్యవతి తదితరు లుపాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో జన జాగృతి రథం ఆవిష్కరణ





- నేరాలపై అవగాహన కలిగి ఉండాలి
- ఏలూరు రేంజ్ ఐ జి పి అశోక్ కుమార్

**అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 20:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా,అమలాపురం లో కోనసీమ జిల్లా ఎస్పి బి.కృష్ణారావు ఆధ్వర్యంలో మహిళల భద్రత, సైబర్, ఇతర నేరాలపై అవగాహన కొరకు "జన జాగృతి రథం" ను అమలాపురం లో ఏలూరు రేంజ్ ఐ జి పి, జి.వి.జి అశోక్ కుమార్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులని బట్టి నేరం జరిగిన తర్వాత తీసుకునే చర్యలు కన్నా నేరాలు జరగకుండా ప్రజలు జాగ్రత్త పడవలసిన అవసరం ఉందని,తద్వారా జరగబోయే నష్టాలు నివారించవచ్చునని, జాతరలు, పండుగలు, పెద్ద పెద్ద ప్రోగ్రాములు జరిగేటప్పుడు ప్రజలకు ఈ "జన జాగృతి రథం" ద్వారా విస్తృత స్థాయిలో అవగాహన వీడియోలు ప్రదర్శించడం జరుగుతుందని, తద్వారా నేరాలు జరగకుండా ప్రజలు తగిన జాగ్రతలు తీసుకుని అప్రమత్తతో మెలగాలని సూచించారు.

ఈ సందర్భంగా ఏలూరు రేంజ్ జి.వి.జి అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా స్కూల్స్/కాలేజెస్ లో జరుగుతున్న నేరాల మీద విద్యార్థులకు ముఖ్యంగా అమ్మాయిలకు అవగాహన వుండాలని,మహిళలు/పిల్లల మీద జరిగే ఆకృత్యాల మీద మహిళలకు/పిల్లలకు అవగాహన ఉండాలని చెప్పడం ద్వారాగా కాకుండా చూడడం ద్వారా ఎక్కువగా గ్రహిస్తారని జన జాగృతి రథం ద్వారా జిల్లాలో నలుమూలల ముఖ్యమైన కూడళ్లలో, జాతర్లు, ఉత్సవాలు సమయములో, రద్దీ ప్రదేశాలలో మహిళలపై ఆకృత్యాల పై / సైబర్ క్రైమ్ మీద మరియు ఇతర నేరాల మీద అవగాహన కల్పిస్తూ వీడియోలను ప్రదర్శించడం జరుగుతుందని తద్వారా ప్రజలను చైతన్యవంతులుని చేయవచ్చని తెలిపినారు. అంతేకాక శక్తి టీమ్స్ జిల్లాలో విస్తృతంగా పనిచేస్తున్నాయని, శక్తి టీమ్స్ వారు ఎల్లవేళల అందుబాటులో ఉంటారని, విధ్యార్దినిలు, మహిళలు శక్తి టీమ్స్ సేవలను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేసారు.

ఈ వాహనం ఏర్పాటులో సహాయ సహకారాలు అందించిన ఓఎన్జిసి, రాజమండ్రి వారిక, స్వచ్ఛంద సంస్థ అయిన స్నేహిత ఎన్జీవో ఇంచార్జ్ స్వర్ణలత గారికి జిల్లా ఎస్పి కృతజ్ఞతలు తెలిపినారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏలూరు రేంజ్ జి.వి.జి అశోక్ కుమార్ ఐపిఎస్ , జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు, జిల్లా అదనపు ఎస్పీ ఎ.వి.ఆర్.పి.బి.ప్రసాద్, అమలాపురం సబ్ డివిజన్ డిఎస్పి, టి.ఎస్.ఆర్.కె.ప్రసాద్ , రామచంద్రాపురం సబ్ డివిజన్ డిఎస్పి బి.రఘువీర్, ట్రైనీ డిఎస్పి శ్రీమతి ప్రదీప్తి, ఓఎన్జిసి రాజమండ్రి లేఫ్నెంట్ కల్నల్ కులదీప్ సింగ్ (సెక్యూరిటీ ఇంచార్జ్), స్నేహిత ఎన్జీవో ఇంచార్జ్ స్వర్ణలత, అమలాపురం టౌన్, రూరల్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది హాజరైనారు.



## వరద ముంపు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలి





ఎస్పీ అమిత్ బర్గర్

**చింతూరు, పెన్ పవర్, ఆగస్టు 20 :**వరదలు తమ ఇళ్లను ముంచెత్తకముందే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని ఎస్పీ అమిత్ బర్గర్ పిలుపునిచ్చారు. చింతూరు, విఆర్పురం, కూనవరం మండలాల్లో ముంపు గురయ్యే గ్రామాలను ఎస్పీ స్వయంగా పర్యటించారు. ఈ సందర్భంగా అధికారులు ఏ ఏ గ్రామాలు ముందుగా ముంపు గురయ్యే అవకాశముందో తెలుసుకుని, ఆ గ్రామాల ప్రజలను వెంటనే రిహాబిటేషన్ సెంటర్లకు తరలించాలని ఆదేశించారు. ప్రజలకు ప్రాణహాని జరగకుండా చూసుకోవాలని అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఎస్పీ స్పష్టం చేశారు. ముంపు ప్రభావితులకు అందిస్తున్న సౌకర్యాలపై ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అపూర్వ భరత్ నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తరువాత చింతూరులోని ఐటిడిఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలీస్ కంట్రోల్ రూమ్ను ఎస్పీ పరిశీలించారు. అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభమ్ అనోర్, ఓఎస్డీ జగదీష్ హడహళ్లి, అడిషనల్ ఎస్పీ పంకజ్ కుమార్ మీనా, నాలుగు మండలాల రెవెన్యూ అధికారులు, ఎండిఓలు, చింతూరు సిఐ గోపాలకృష్ణ, ఎటపాక సిఐ కన్నపరాజు, మండలాల ఎస్సైలు తదితర అధికారులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలకు పోలీసు అనుమతి తప్పనిసరి..



ఎస్సై డి. రామ్ కూమార్

**సీతానగరం, పెన్ పవర్, ఆగస్టు 20:**వినాయక చవితి ఉత్సవాలకు సంబంధించి అనుమతులు తప్పక తీసుకోవాలని సీతానగరం ఎస్సై డి. రామ్ కూమార్ స్పష్టం చేశారు.

రాబోయే వినాయక చవితి సందర్భంగా పందిరి, మండపాలు ఏర్పాటు చేసుకోదలచిన వారు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్సై డి. రామ్ కూమార్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పందిళ్లు, మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి 5 లేదా అంతకంటే ఎక్కువ మంది కమిటీగా ఏర్పడి వారి వివరాలు సంబంధిత పోలీస్ స్టేషన్లలో ఇచ్చి వారి గుర్తింపు కార్డు నకలు కాపీలు జత చేయాలని పేర్కొన్నారు. ప్రైవేట్ లేదా ప్రభుత్వ శాఖలకు సంబంధించిన స్థలాల్లో విగ్రహాన్ని ఏర్పాటు చేయదలచిన వారు ముందుగా సదరు ప్రైవేటు స్థలమైతే స్థల యజమాని అనుమతి, ప్రభుత్వ స్థలమైతే పంచాయతీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఫైర్, విద్యుత్ శాఖల అనుమతి తీసుకోవడంతోపాటు సూచించిన నియమ నిబంధనలకు అనుగుణంగా వినాయక చవితి పందిళు ్ల, మండపాలు వద్ద ఇసుక, నీళ్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండపాల్లో దీపారాధనల వలన అగ్నిప్రమాదాలు జరగకుండా జాగ్రతలు తీసుకుంటూ ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్ జరుగకుండా వైరింగ్ జాగ్రత్తగా చేయించుకోవాలని కోరారు. విగ్రహాల ఎత్తు, బరువు, ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య, నిమజ్జనం చేసే తేదీ, సమయం, నిమజ్జన మార్గం, విగ్రహ నిమజ్జనానికి ఉపయోగించే వాహన వివరాలను విధిగా తెలియజేయాలని పేర్కొన్నారు. ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే సౌండ్ బాక్స్లను ఉపయోగించాలని, భద్రత కొరకు రాత్రి సమయాల్లో మండపాల వద్ద విధిగా ఆర్గనైజింగ్ కమిటీ వారి ప్రతినిధులు కాపలా ఉండాలని స్పష్టం చేశారు. పందిళ్లు గాని, విగ్రహం పెట్టే ప్రదేశం గాని రోడ్డుపైన ఉండరాదని, బ్యానర్లు కాని, ఫ్లెక్సీలు గాని రోడ్డుపైన ప్రజల రాకపోకలకు, ట్రాఫిక్కు అంతరాయం కలిగించరాదని పేర్కొన్నారు. ఊరేగింపు సమయంలో మందుగుండు సామగ్రిని పేల్చరాదని, పందిళ్ల వద్ద అనుచిత ప్రదర్శనలు, అసభ్య నాట్య ప్రదర్శనలు ఏర్పాటు చేయకుండా కమిటీ వహించాలని పేర్కొన్నారు. నిమజ్జన ఊరేగింపునకు అనుమతించిన సమయం, నిమజ్జనకు కేటాయించిన ప్రదేశం, ఊరేగింపునకు కేటాయించిన మార్గం తదితర నిబంధనలు కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. నిమజ్జనానికి వెళ్లే వాహనంపై మద్యం లేదా మత్తు పదార్థాలను సేవించిన వారు లేదా మైనర్లు ఉండరాదని, వెలుతురు వుండగానే నిమజ్జన ప్రదేశానికి వెళ్లాలని, ఊరేగింపు సమయంలో ట్రాఫిక్ ఇబ్బంది కలుగకుండా రద్దీని నివారించేందుకు, భద్రత కోసం తగినంత మందిని అ ఏరియా ఉత్సవ కమిటీ నిర్వాహ కులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నిమజ్జనానికి చిన్న పిల్లలను, మద్యం సేవించిన వారిని తీసుకెళ్లరాదని, శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలని కోరారు.

# ఆటో కార్మికులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి.






కిర్లంపూడిలో ఆటో కార్మికులు భారీ నిరసన ర్యాలీ.

**కిర్లంపూడి,పెన్ పవర్, ఆగస్టు 20:** స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఫ్రీ బస్సు ఏర్పాటు చేయడం వల్ల ఆటో కార్మికులు అన్ని విధాలా నష్టపోతున్నారని, ప్రభుత్వం గమనించి ఆటో కార్మికులు అన్ని విధాలా ఆదుకోవాలని మండల కేంద్రమైన కిర్లంపూడిలో పలు ఆటో యూనియన్ ల ఆధ్వర్యంలో బుధవారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించి, స్థానిక ఏనుగు వీధి సెంటర్లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు మాట్లాడుతూ, స్త్రీ శక్తి పథకంవల్ల మహిళలకు ఫ్రీ బస్సు ఇవ్వడం వల్ల ఆటో మీద ఆధారపడి జీవనం వెళ్లదీస్తున్న మా బ్రతుకులు చిన్నాభిన్నం అయ్యే ప్రమాదం ఉందన్నారు. చదువుకున్నా ఉద్యోగం లేకపోవడంతో అప్పులు చేసి ఆటోలు కొనుక్కుని చాలీచాలని ఆదాయాలతో తమ కుటుంబాలను పోషించుకుంటున్నామన్నారు. కునికే నక్క మీద తాటికాయ పడ్డట్టుగా స్త్రీ శక్తి పథకంతో ఆటో మీద ఆధారపడి జీవిస్తున్న తమ కుటుంబాలు వీధిన పడతాయన్నారు. చేనేత,మృత్యుకారులు, అన్ని రంగాల వారితో మాట్లాడిన ప్రభుత్వం ఆటో కార్మికులతో కూడా మాట్లాడి ఒక నిర్ణయం తీసుకుంటే బాగుండేది అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించి తమ కడుపు మంటను అర్థం చేసుకుని, ఆటో కార్మికులకు అన్ని విధాల న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆటో కార్మికులందరూ ఏనుగు వీధి సెంటర్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు బయలుదేరి డిప్యూటీ తహసీల్దార్ సాయికిరణ్ కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ గణపతి ఆటో యూనియన్ ప్రెసిడెంట్ మర్రా చిట్టిబాబు, శ్రీ ప్రసన్నాంజనేయ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ బర్రే సింహాచలం, యూనియన్ నాయకులు మళ్ల శ్రీను, ఆడారి కుమార్, దుర్గబాబు, సూరిశెట్టి చిన్న, తాటిపర్తి అప్పన్న, పండు, కొవ్వుల నాగభూషణం, మురా పెద వీర్రాజు,కొట్టు శ్రీను, నక్కా కృష్ణ, నామన మల్లి,ఇజ్రాయేల్, చింత శివభూమి, రాకోటి ప్రసాద్,అధిక సంఖ్యలో పలు ఆటో యూనియన్ కార్మికులు పాల్గొన్నారు.




## అధికారులతో మునిసిపల్ కమిషనర్ సమీక్ష సమావేశం




**అమలాపురం .పెన్ పవర్, ఆగస్టు 20:** పురపాలక సంఘ కార్యాలయంలో పురపాలక సంఘ సెక్షన్ హెడ్స్, సచివాలయాల సిబ్బందితో పీ4 కార్యక్రమం, నీటి పన్నుల వసూళ్ళు, గ్రీన్ కవరేజ్ సర్వే, రోడ్లపై పశువుల సంచారం నియంత్రణ అంశాలపై మున్సిపల్ కమీషనర్ వి. నిర్మల్ కుమార్ సమీక్షా సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ వి.నిర్మల్ కుమార్ మాట్లాడుతూ అనధికార లే-అవుట్లు క్రమబద్ధీకరణ, ఎల్.ఆర్.ఎస్ పై సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించారు. అనధికార లే-అవుట్లలో కొనుగోలు చేసిన ఫ్లాట్లను రెగ్యులరైజేషన్ చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని, ఎల్.ఆర్.ఎస్ పై పట్టణ ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని తెలియజేశారు.రోడ్లపై విచ్చలవిడిగా విడిచిపెడుతున్న ఆవులు, ఆభోతులు యజమానులను గుర్తించి, వారిపై చట్టరీత్యా కఠినమైన చర్యలు తీసుకోవడానికి జాబితాను సిద్ధం చేయాలని ప్రజారోగ్య, సచివాలయాల సిబ్బందికి సూచించారు. పీ4 కార్యక్రమంలో భాగంగా అమలాపురం పట్టణములో గుర్తించిన బంగారు కుటుంబాలను మార్గదర్శులతో అనుసంధానం వెంటనే పూర్తి చేయాలని మున్సిపల్ సిబ్బందికి ఆధేశాలు జారీ చేశారు. నీటి పన్నుల వసూళ్ళను బాగా మెరుగు పరచాలని, గ్రీన్ కవరేజ్ సర్వేను వెంటనే పూర్తి చేయాలని పురపాలక సంఘ వివిధ సెక్షన్ల అధికారులకు మున్సిపల్ కమీషనర్ వి.నిర్మల్ కుమార్ ఆధేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో డీఈఈ,కె.వి.వి.సత్యనారాయణ , టీపీవో బి.రాణి సంయుక్త , ఏఈలు వి.కృష్ణ గారు, డి.ఎస్.భాస్కర్ , కె.వెంకటేష్, మేనేజర్ డి.ప్రభాకర రావు, మున్సిపల్ , సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 20 :** ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుభందం కాకినాడ జిల్లా రెండవ మహాసభలు సెప్టెంబర్ 30, అక్టోబర్ 1న రెండు రోజుల పాటు జరగనున్నాయని యూనియన్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా మహాసభల పోస్టర్ ను బుధవారం జగ్గంపేట రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ కార్మికుల ప్రయోజనాలకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, మహాసభలు జయప్రదానికి తన వంతు సహకారాలు పూర్తిస్థాయిలో అందిస్తానని హామీ ఇచ్చారు. ఈనెల 23వ తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటన పెద్దాపురంలో జరుగుతున్న సందర్భంగా భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై వినతిపత్రం అందించే ఏర్పాటును ఎమ్మెల్యే నెహ్రూ జిల్లా కలెక్టర్ సాగిలి మోహన్ తో చర్చించారు. ఈ సందర్భంగా సంఘం కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వరరావు, కార్యనిర్వాహక అధ్యక్షులు చెక్కల రాజ్ కుమార్ మాట్లాడుతూ, 2020లో జగన్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను నిలుపుదల చేస్తూ తీవ్ర అన్యాయం చేశారన్నారు. అప్పటినుండి ఏ ప్రమాదంలో కార్మికుల చనిపోయినా కార్మికుని కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, సంక్షేమ బోర్డు పథకాలు అమలులోకి వస్తే కొంతమేర కార్మికుల ప్రయోజనాలు నెరవేరుతాయని, తక్షణం సంక్షేమ బోర్డు అమలకు ఆటంకంగా ఉన్న జగన్ ఉత్తర్యులు 1214 మెమో సర్కులర్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## కాకినాడలో ఆర్‌బిఐ ఆధ్వర్యంలో ఆర్థిక సాక్షరతా కార్యక్రమం



**కాకినాడ, పెన్ పవర్, ఆగస్టు 20:**రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ఆర్థిక సమావేశం మరియు అభివృద్ధి విభాగం ఆధ్వర్యంలో కాకినాడలో ఫీల్డ్ లెవల్ ఫైనాన్షియల్ లిటరసీ ఈవెంట్ (ఎఫ్ఎల్ఎఫ్ఎల్ఈ) ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ప్రజలకు ఆర్థిక సమావేశం, సురక్షిత డిజిటల్ బ్యాంకింగ్, వినియోగ దారుల రక్షణపై అవగాహన కల్పించారు.కార్యక్రమానికి ఆర్‌బిఐ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ మహానా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ బి.జి.ఆర్. నాయుడు, కానరా బ్యాంక్ రీజినల్ మేనేజర్ ఆర్. గణేష్, ఎస్‌బిఐ డిప్యూటీ రీజినల్ మేనేజర్ శ్రీనివాస్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సి.హెచ్.ఎస్.వి. ప్రసాద్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రియంవద, సైబర్ సెక్యూరిటీ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామ్ కుమార్, నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ వై. సోమీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.రైతులు, స్వయంసహాయక సమూహాల సభ్యులు, విద్యార్థులు, వృద్ధులు సహా వివిధ వర్గాల ప్రజలు ఉత్సాహంగా హాజరైన ఈ కార్యక్రమంలో డిజిటల్ లావాదేవీల భద్రత, సామాజిక భద్రతా పథకాలు (పి ఎం జె జె వై, పి ఎం ఎస్ బి వై, ఏపీ వై), ఆర్బిఐ అంబుడ్స్‌మన్ ద్వారా వినియోగదారుల ఫిర్యాదు పరిష్కారం, ఉద్గమ్ పోర్టల్ ద్వారా మరచిపోయిన డిపాజిట్లను తిరిగి పొందే విధానం వంటి అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా మహానా మాట్లాడుతూ, "ఆర్థిక సాక్షరత ప్రతి ఇంటిని శక్తివంతం చేస్తుంది. ఇది ప్రజలను మోసాల నుండి రక్షిస్తూ, డిజిటల్ యుగంలో సమర్థవంత మైన ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడానికి తోడ్పడుతుంది" అన్నారు. ప్రశ్నోత్తరాల ఇంటరాక్టివ్ సెషన్‌తో కార్యక్రమం ముగిసింది.

## శ్రీనివాస స్మార్ట్ హాస్పిటల్ ను డిఎం అండ్ హెచ్ఓ కె.వెంకటేశ్వరావు ఆకస్మిక తనిఖీ



**తాళ్ళపూడి, పెన్ పవర్, ఆగస్ట్ 20:**మండలంలోని ప్రక్కిలంక టీ జంక్షన్ వద్ద ఉన్న శ్రీనివాస స్మార్ట్ హాస్పిటల్ ను మంగళవారం డిఎం అండ్ హెచ్ఓ కే.వెంకటేశ్వరరావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ వంటి అనేక సీజన్ వ్యాధులపై దిశ నిర్దేశం చేశారు. హాస్పిటల్లోని సదుపాయాలు, సేవలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారని హాస్పిటల్ యాజమాన్యం పెన్నాడ నరసింహమూర్తి తెలియజేశారు. డాక్టర్ చరణ్, డాక్టర్ భవ్య శ్రీనివాస స్మార్ట్ హాస్పిటల్ నందు అందించే సేవలు, సదుపాయాలను డిఎం అండ్ హెచ్ఓ కి వివరించారు. ఈ కార్యక్రమంలో బి.కృపావరం, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ రద్దు చేయాలి

- మాలల అభివృద్ధికి అధిక శాతం రుణాలు అందించాలి
- రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్ కు దళిత ఐక్యవేదిక వినతి





**అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 20:** రాజ్యాంగానికి విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం అన్యాయంగా చేసిన ఎస్సీ వర్గీకరణ వెంటనే రద్దు చేయాలని రాష్ట్రంలోనూ ముఖ్యంగా మాల సామాజిక వర్గం అధిక సంఖ్యలో ఉన్న అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మాలల అభివృద్ధి కొరకు అధిక శాతం రుణాలు కేటాయించాలని మాల సామాజిక వర్గాన్ని అణచివేసే ప్రభుత్వ కుట్రలను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం అమలాపురం చేసిన రాష్ట్ర మాల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయ్ కుమార్ ను కలసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ విజయ్ కుమార్ తో నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా ఏకసభ్య కమిషన్ నియమించి, ఆ కమిషన్ ఇచ్చిన తప్పుడు రిపోర్టుల ఆధారంగా చేసుకొని రాజ్యాంగానికి విరుద్ధంగా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేసి దళితులను అన్యాయంగా విడదీశారని, ఇది రాజ్యాంగంలో 341 ఆర్టికల్ కు విరుద్ధమని తెలిపారు రాజీవ్ రంజాన్ మిశ్రా కమీషన్ తప్పుడు రిపోర్టుతో మాలలపై కక్ష కట్టి రాష్ట్ర ప్రభుత్వం అడ్డదారుల్లో వర్గీకరణ చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ పై ప్రభుత్వం పునరాలోచన చేయాలని రాష్ట్రంలో అధిక సంఖ్యలో ఉన్న మాలల అభివృద్ధికి అధిక శాతం రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు .మాల కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్ సమక్షంలో చైర్మన్ కు వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా దళిత ఐక్యవేదిక చైర్మన్ భారత రిపబ్లికన్ పార్టీ జాతీయ కార్యదర్శి డిబి లోక్ కన్వీనర్ జంగా బాబురావు కార్యదర్శి ఇసుకపట్ల రఘుబాబు కోకన్వీనర్ రేవు తిరుపతిరావు నెల్లి లక్ష్మీపతి నూకపెయ్యి చిన్న నెల్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయక విగ్రహాలు



**వై రామవరం, పెన్ పవర్, ఆగస్టు 20 :** ఏజెన్సీలో వినాయక చవితి ఉత్సవాలకు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయక విగ్రహాలను అమ్మకాలు సాగిస్తున్నారని పలువురు అంటున్నారు.

నిబంధనలకు విరుద్ధంగా పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను ఏజెన్సీలో జోరుగా విక్రయాలు సాగిస్తున్నారని పలువురు అంటున్నారు. చిన్న విగ్రహం నుండి పెద్ద విగ్రహం వరకు 2000 రూపాయల నుండి 20 వేల రూపాయల వరకు ధర పలుకుతుందని తెలిపారు. వినాయక చవితి సందర్భంగా మట్టి విగ్రహాలనే వాడాలని ప్రకటనలు గుప్పించే పలువురికి ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను నిరోధించడంలో విఫలం అవుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

## సిపిఐ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలి




**జీలుగుమిల్లి, పెన్ పవర్, ఆగస్టు 20 :** ఒంగోలులో ఈ నెల 28వ తేదీన జరిగే రాష్ట్ర సిపిఐ మహా సభను విజయవంతం చేయాలని మండల కార్యదర్శి కారంధారయ్య ,జిల్లా కార్యవర్గ సభ్యులు కొప్పుల నాగరాజు పిలుపునిచ్చారు. బుధవారం స్వర్ణ వారి గూడెం పంచాయతీ నిర్వాసిత గ్రామమైన కన్నాయి గుట్టలో మహాసభ పోస్టర్ను ఆవిష్కరించారు. పోలవరం నియోజకవర్గం నుండి సిపిఐ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి హాజరుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పోడియం వెంకటేశ్వరరావు, మిరియాల లక్ష్మణరావు, మిర్యాల నాగరాజు, ఏఎస్ఎఫ్ నాయకురాలు కారం లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడలో అండర్-22 జిల్లా స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు

**కాకినాడ, పెన్ పవర్, ఆగస్టు 25:**జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని అమరావతి చాంపియన్షిప్ కప్ క్రీడలలో భాగంగా అండర్-22 వయస్సు గల పురుషులు %ు% మహిళల జిల్లా స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలను కాకినాడ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక క్రీడా ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి బి. శ్రీనివాస కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల 21న మధ్యాహ్నం 3.00 గంటలకు హాజరుకావాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. అభ్యర్థులు తమతో పాటు తీసుకురావాల్సిన పత్రాలు:1. పుట్టినతేది ధృవపత్రం (పంచాయతీ/మున్సిపాలిటీ/కార్పోరేషన్ జారీ చేసినది, 22 సంవత్సరాల లోపు వయసు గలవారికి మాత్రమే అర్హత)

2. ఆధార్ కార్డు (స్థానిక జిల్లా గుర్తింపు కోసం)
3. రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు
4. ఈ పోటీలకు కాకినాడ జిల్లా మొత్తంమీద ఆసక్తి గల ప్రతిభావంతులైన క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించవచ్చని జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి తెలిపారు.

# జాతీయ గుర్తింపు పొందిన డి. రామవరం ఆయుష్మాన్ హెల్త్ సెంటర్..



**అడ్డతీగల, పెన్ పవర్, ఆగస్టు 20:**అడ్డతీగల మండలం దుప్పులపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల డి.రామవరం ఆయుస్మాన్ ఆరోగ్య మందిర్ హెల్త్ సెంటర్ కు జాతీయ స్థాయి గుర్తింపులభించ్చిందని, పీహెచ్ వైద్యాధికారి డాక్టర్ స్పందన మరియు డాక్టర్ శివ రెడ్డి తెలిపారు.ఆరోగ్య కేంద్రం లో పరిసరాలపరిశుభ్రత,గర్భిణీలు,బాలింతలు, శిశుసంరక్షణ పై, కమ్యూనికేబుల్, నాన్ కమ్యూనికేబుల్ వ్యాధుల నివారణ వంటి అంశాల పై పరిశీలన ద్వారా కేంద్ర ఆరోగ్య శాఖ నిర్దేశించిన, జాతీయ నాణ్యత హామీ ప్రమాణాలు పాటిస్తున్న సంస్థ గా 87.44% శాతం గుర్తింపు పొందిందని తెలిపారు. ఈ సందర్భంగా డి.రామవరం లొ వైద్య సేవలు అందిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విజయ పరిమళ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.జాతీయ స్థాయి గుర్తింపు పొందినందుకు ఏఎన్ఎం లకు, ఆశ సిబ్బంది, తదితరులకు అభినందనలు తెలియజేసారు.

# అనుకూల పాలెం లో యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన దుచ్చర్తి ఎస్సై పార్థసారథి..





**అడ్డతీగల, పెన్ పవర్ ,ఆగస్ట్20:** అడ్డతీగల మండలం అనుకులపాలం గ్రామంలో దుచ్చర్తి ఎస్సై పార్థసారథి యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యువత చెడు వ్యసనాలకు లోను కాకూడదని, అలాగే చదువుకున్న వారు ఎవరైనా మధ్యలో మానేస్తే వారిని మళ్లీ బడి లో జాయిన్ చేసే బాధ్యత తాను తీసుకుంటానని, డిగ్రీ అయిన వాళ్ళు తన దగ్గరికి రావాలని, స్వయంగా వారికి పోలీస్ ట్రైనింగ్ కు పంపే బాధ్యత తాను తీసుకుంటానని, అదేవిధంగా మహిళల పట్ల ఎవరు అసభ్యకరంగా ప్రవర్తించరాదని, స్త్రీలను గౌరవించాలని, గ్రామాలలో నాటు సారా మహమ్మారిని తరిమికొట్టాలని, అలాగే గంజాయి వంటి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ముందుగా మన ఆరోగ్యాలు కాపాడుకోవాలని, వర్షాకాలం కారణంగా మద్యం సేవించి ఎవరు నీటి కాలవలో దిగరాదని, జాగ్రత్తలు పాటించాలని, చిన్నపాటి అనారోగ్యమైన దగ్గరలో ఉన్న గవర్నమెంట్ హాస్పిటల్ కి వెళ్లి వైద్యం చేయించుకోవాలని, ఏ సమస్య వచ్చినా ముందుగా పోలీస్ స్టేషన్కు వచ్చి మీ సమస్యపై కంప్లైంట్ ఇచ్చిన 24 గంటల సమస్య పరిష్కరిస్తామని, గ్రామస్తులకు ఎస్ఐ పార్థసారథి తెలిపారు. అవగాహన కార్యక్రమం అనంతరం గ్రామంలో యువతకు వాలీబాల్ కిట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎస్సై రాము , రైటర్ సూరిబాబు, పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాజుపాలెం-రామవరం రోడ్డు తక్షణమే వేయాలని వైసీపీ ఇంచార్జి తోట నరసింహం ఆధ్వర్యంలో వినూత్న నిరసన.







**-రాష్ట్ర వైసీపీ యువజన విభాగం కార్యదర్శి తోట రాంజీ ఆధ్వర్యంలో రోడ్డుపై వరినాట్లు వేస్తూ నిరసన.**

**కిర్లంపూడి,పెన్ పవర్, ఆగస్టు 20**: కిర్లంపూడి మండలం రాజుపాలెం నుండి రామవరం వరకు వెళ్లే ఆర్ అండ్ బి రహదారి నిర్మాణం తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేస్తూ మాజీమంత్రి,జగ్గంపేట నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ తోట నరసింహం,రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తోట రాంజీ ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,స్థానిక ప్రజలు బుధవారం వినూత్న నిరసన చేపట్టారు.రామచంద్రాపురం రహదారిపై వరి నాట్లు వేసి వినూత్న నిరసన తెలిపారు.ఈ సందర్భంగా తోట నరసింహం మాట్లాడుతూ అధ్వానంగా ఉన్న ఈ రహదారిపై ప్రయాణం చేస్తూ పలువురు ప్రమాదాల బారిన పడుతున్నారని,ప్రస్తుత పాలకులు,సంబంధిత అధికారులు ఇప్పటికైనా కళ్లు తెరిచి రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.నా పదవి కాలంలో ఈ రోడ్డుని ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా పలుమార్లు అభివృద్ధి పనులు చేపట్టానని,మన ప్రక్కనున్న నియోజకవర్గాల్లో గత వైసీపీ ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యేలు రోడ్ల నిర్మాణానికి కృషి చేసి అభివృద్ధి చేసారన్నారు. జగ్గంపేట ఎమ్మెల్యే అసమర్థత వల్లే ఈ రోడ్లకు ఇప్పుడు దుస్థితి వచ్చిందన్నారు.అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు 15 నెలలు గడుస్తున్నా ప్రస్తుత పాలకులు కుంటిసాకులతో పబ్బం గడుపుతున్నారే తప్ప ప్రజా సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని నిర్మాణం చేపట్టడం లేదంటూ మండిపడ్డారు.ఈ రహదారి దుస్థితిపై త్వరలో సంబంధిత అధికారుల్ని కలిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరతామన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిఠాపురం పర్యటనకు వస్తే ఈ రోడ్డుపై ప్రయాణించి ప్రజల యొక్క కష్టాలను తెలుసుకోవాలన్నారు. అభివృద్ధి అంటే ఏదో రెండు సిమెంట్ రోడ్లు, రెండు బీటీ రోడ్లు వేసి డప్పు కొట్టుకోవడం కాదని అస్తవ్యస్తంగా ఉన్న ఇటువంటి రోడ్లు వేసి అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకోవాలని ప్రస్తుత పాలకులని ఉద్దేశించి అన్నారు.ఈ కార్యక్రమంలో గండేపల్లి ఎంపీపీ చలగళ్ల దొరబాబు,కరుటూరి శ్రీనివాస్, శర్మ,కిర్లంపూడి,జగ్గంపేట మండలాల పార్టీ అధ్యక్షులు పెనగంటి రాజేష్,రావుల గణేష్ రాజా,తామరాడ,పాలెం,వీరవరం సర్పంచులు తోట అయ్యన్న,అడబాల సుబ్బారాయుడు,అంబటి బుజ్జమ్మ,ఆరిశ సత్యన్నారాయణ,తేజోమూర్తుల జగదీష్ శర్మ,ఓలేటి రాజేశ్వరరావు,వేగి రామకృష్ణ,పాముల చంటిబాబు,కర్రి వెంకటరమణమూర్తి,ఆడారి మహేష్, ఆడారి రాజబాబు, బేరి బాబ్జి,పెద్దిరెడ్డి లక్ష్మణ్,రాపేటి శ్రీనువాస్,అడబాల నాగు, అధిక సంఖ్యలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడులో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి



**ప్రత్తిపాడు, పెన్ పవర్, ఆగష్టు 20 :** అంబేద్కర్ కళామందిర్ సెంటర్ వద్ద భారత దేశ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు మాజీ కేంద్ర మంత్రి మల్లిపూడి పల్లం రాజు ఆదేశాల మేరకు, పీసీసీ సభ్యుడు ధరణాలకోట శ్రీను ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో రాజీవ్ గాంధీ విగ్రహానికి శ్రీను పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఆయన భారతదేశానికి ఐటీ రంగాన్ని పరిచయం చేసిన దూరదృష్టి నాయకుడని కొనియాడారు. విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించి, మహిళల అభివృద్ధి కోసం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, దేశ ఆర్థిక రంగానికి పునాది వేసినవారని వివరించారు. అంతేకాదు యువతకు 21 ఏళ్ల వయసు నుంచి 18 ఏళ్లకు ఓటు హక్కు కల్పించడం ద్వారా ప్రజాస్వామ్యానికి మరింత బలం చేకూర్చారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కందిమల్ల శామ్యూల్, దాసరి సత్తిబాబు, స్వర్ణపూడి కోటేశ్వరరావు, మోరా రాంబాబు, కాకర నాగేశ్వరరావు, సలాది దొరబాబు, మువ్వల అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంతోనే సంపూర్ణ ఆరోగ్యం



**అంబాజీపేట,పెన్ పవర్, ఆగష్టు20:**పరిసరాలను పరిశుభ్రంతోనేసంపూర్ణ ఆరోగ్యంగా ఉందామని వాడకపు నీరు నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని పీహెచ్ సీ అభివృద్ధి కమిటీ చైర్మన్, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు అన్నారు.

ప్రపంచ దోమల దినోత్సవాన్ని పురస్కరించుకుని అంబాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో సబ్ యూనిట్ అధికారి ఎన్.వి.రామారావు అధ్యక్షతన దోమల నివారణపై ర్యాలీని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.పి.పి. మాట్లాడుతూ దోమ కాటు ప్రమాదమని, నివారణకు అందరం సమిష్టిగా పనిచేసి సంపూర్ణ ఆరోగ్యంగా ఉందామని అన్నారు. అనంతరం బి.అప్పారావు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు, అసిస్టెంట్లు, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

# తామరాడలో ఘనంగా అయ్యప్ప స్వామి మూడవ వార్షికోత్సవం



కిర్లంపూడి, పెన్ పవర్, ఆగస్టు 20:కిర్లంపూడి మండలం తామరాడ గ్రామంలో అయ్యప్ప స్వామి మూడవ వార్షికోత్సవం బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వేకువ జామున నుంచి స్వామి వారికి అభిషేకాలు పూజలు నిర్వహించారు. అయ్యప్ప భక్తులు ,తామరాడ గ్రామ ప్రజల ఆర్థిక సహాయ సహకారాలతో ఈ పూజ కార్యక్రమాలు ఎంతో ఘనంగా నిర్వహించారు.తామరాడ, గోనేడ,పాలెం, రామచంద్రపురం, సోమరాయణంపేట చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఎల్లవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ దోమల దినోత్సవం.. ర్యాలీ

**అడ్డతీగల,పెన్ పవర్,ఆగస్టు20:** అడ్డతీగల మండలం ఎల్లవరం గ్రామంలో ప్రపంచ దోమలు దినోత్సవ సందర్భంగా,ఎల్లవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్య అధికారి సమక్షంలో ,ఎల్లవరం గ్రామంలో పి.హెచ్.సి సిబ్బంది స్కూలు విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో ఇళ్ల వద్ద పరిసరాల శుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు వృద్ధి చెందే ప్రదేశాలను పూర్తిగా నిర్మూలించాలని, ప్రతి శుక్రవారం తప్పనిసరిగా "ఫ్రైడే డ్రైడే" తప్పనిసరిగా పాటించాలని. మలేరియా. డెంగ్యూ. చికెన్ గునియా. మెదడు వాపు. పైలేరియా. వంటి వ్యాధులపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని, మరియు చుట్టుపక్కల వారికి అవగాహన కల్పించాలని, స్వచ్ఛత - ఆరోగ్యం-భద్రత అనే సంకల్పంతో దోమలు లేని గ్రామ నిర్మాణం కోసం కృషి చేస్తానని, ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడంలో నా వంతు పాత్ర పోషిస్తానని ప్రజా అభ్యున్నతి. ఎనలేని ఆరోగ్యం సేవలు అందించడం జరుగుతుందని ప్రతి ఒక్కరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వై. దేవిప్రియాంక,వైద్య అధికారి డాక్టర్.ఎస్తేర్ రాణి, సబ్ యూనిట్ అధికారి కే.లక్ష్మణరావు, మలేరియా టెక్నికల్ సూపర్వైజర్ పి. శ్రీనివాసరెడ్డి,హెచ్ వీలు, సత్యవతి, చిన్నయమ్మ,హెల్త్ అసిస్టెంట్లు, విద్యార్థులు,గ్రామస్తులు పాల్గొన్నారు.



# అత్తమామలను కిరాతకంగా కడతేర్చిన అల్లుడు





**గోపాలపురం/నల్లజర్ల,పెన్ పవర్ ఆగస్టు 20 :**నియోజకవర్గంలోని నల్లజర్ల మండలంలోని ఘంటవారిగూడెంలో జరిగిన జంట హత్యలు గ్రామస్తులను భయభ్రాంతులకు గురిచేసాయి.వివరాల్లోకి వెళితే ఏలూరు జిల్లాకు చెందిన రామ కోటేశ్వరరావుకు ఘంటవారిగూడెం గ్రామానికి చెందిన నాగేశ్వరికి గత 12 ఏళ్ల కిందట వివాహం జరిగింది.ఇద్దరు పిల్లలు ఉన్నారు.ఆనాటి నుండి నేటి వరకు భార్యాభర్తల మధ్య తరచూ మనస్పర్థలు వస్తూనే ఉన్నాయి.దీంతో పరిస్థితిని గమనించిన నాగేశ్వరి తండ్రి బాబురావు(50) ఏడాది క్రిందట తన కూతుర్ని ఘంటవారిగూడెం తీసుకువచ్చారు.అప్పటినుండి ఆమె అక్కడే ఉంటుంది.అయితే అల్లుడు రామ కోటేశ్వరరావు తన భార్యను కాపురానికి పంపించాలని బుధవారం అత్తమామల ఇంటికి వెళ్లి అడిగాడు.మాట మాట పెరిగి ఘర్షణకు దారి తీసింది.దీంతో రామకోటేశ్వరరావు తన వద్ద ఉన్న కత్తితో అత్తమామలైన బాబురావు,శారద (45) లను అత్యంత కిరాతకంగా పీక కోసి చంపాడు.భార్య మీద సైతం దాడీ కి దిగాడు.అయితే ఆమె త్రుటిలో తప్పుకుని ప్రాణాలతో బయటపడింది.తన కళ్ళ ఎదురే జన్మనిచ్చిన తల్లిదండ్రులను అత్యంత కిరాతకంగా చంపడం చూసిన నాగేశ్వరి బోరున విలపిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసింది.రంగంలోకి దిగిన నల్లజర్ల సిఐ బాలశౌరి నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కూటమితోనే అభివృద్ధి-సువర్ణరాజు





**గోపాలపురం/ద్వారకాతిరుమల పెన్ పవర్ ఆగస్ట్ 20:**కూటమి ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి సాధ్యపడుతుందని జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు అన్నారు.నియోజకవర్గంలోని ద్వారకాతిరుమల మండలం గుండుగొలనుకుంట,గున్నంపల్లి సొసైటీల చైర్ పర్సన్ల ప్రమాణ స్వీకార మహోత్సవం బుధవారం ఘనంగా జరిగింది.జనసేన పార్టీకి చెందిన ఈ చైర్ పర్సన్ల ప్రమాణ స్వీకారానికి గోపాలపురం,దేవరపల్లి,నల్లజర్ల,ద్వారకాతిరుమల మండలాలకు చెందిన జనసేన నాయకులు,రైతులు,అభిమానుల సమక్షంలో ప్రమాణ స్వీకారం జరిపించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సువర్ణ రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రజలకు చేరువలో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.కూటమి ప్రభుత్వం ఎంతో నమ్మకంతో ఈ పదవికి ఎంపిక చేస్తారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా సొసైటీల అభివృద్ధికి నిరంతరం శ్రమించాలన్నారు.ఈ కార్యక్రమానికి తరగల్ల శ్రీను,చిలుపూరి ఫణి,జుత్తుగ శ్రీనివాసరావు,బండారు పవన్,చోడసాని బాపిరాజు,కలూరి సత్తిబాబు,కూటమి నాయకులు హాజరయ్యారు.

## వరద తగ్గే వరకు అప్రమత్తంగా ఉండాలి



పునరావాస కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

**కుక్కునూరు,పెన్ పవర్,ఆగస్ట్ 20 :**వరద ముంపు ప్రాంతాలలోని ప్రజలను సహాయ కేంద్రాలకు తరలించి భోజన,వసతి సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు.దాచారం ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఏర్పాటుచేసిన వరద పునరావాస కేంద్రాన్ని బుధవారం పరిశీలించి బాధితులకు అందుతున్న సహాయ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ,వరద సహాయ కేంద్రాలలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, త్రాగునీరు,టాయిలెట్లు, పారిశుద్ధ్యం సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. భోజనంలో ఎటువంటి విమర్శలకు తావులేకుండా నాణ్యమైన సరుకులు, కాయగూరలు వాడాలని, నిర్దేశించిన సమయంలో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం,రాత్రి భోజనాలు అందించాలన్నారు.వరద సహాయ కేంద్రాల వద్ద తప్పనిసరిగా వైద్య కేంద్రం ఏర్పాటుచేయాలని,వైద్య కేంద్రంలో పాము కాటు మందులు అందుబాటులో ఉండేలా చూడాలని,సీజనల్ వ్యాధులు,జ్వరం,డయేరియా,తదితర వ్యాధులకు సంబందించిన మందులు తప్పనిసరిగా ఉండాలన్నారు.వరద సహాయ కేంద్రంలో పరిసరాలలో తప్పనిసరిగా పారిశుద్ధ్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని,అంటువ్యాధులు,దోమలు వ్యాప్తి చెందకుండా ఫాగ్గింగ్ చేయించాలన్నారు.భద్రాచలం వద్ద గోదావరి నదికి రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉన్న దృష్ట్యా,వరద ముంపు ప్రమాద పూర్తిగా తగ్గేవరకూ ప్రజలను వరద సహాయ కేంద్రాలలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.కలెక్టర్ వెంట జంగారెడ్డిగూడెం ఆర్డీఓ రమణ,డిఆర్డిఏ పీడీ ఆర్. విజయరాజు,డిఎస్పీ ఎం. వెంకటేశ్వరరావు,తహసీల్దార్, ఎంపిడిఓ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగులకు సన్మానం...



**అమలాపురం రూరల్, పెన్ పవర్, ఆగస్టు 20:** అమలాపురం రూరల్ మండలం తాండవపల్లి గ్రామ సచివాలయంలో విధులు నిర్వర్తిస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా ఇటీవల బదిలీపై వెళ్లిన సచివాలయ ఉద్యోగులను గ్రామ సర్పంచ్ గంగుమళ్ళ యేసుబాబు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారి ఉత్తమ సేవలను పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రేవు శ్రీనుబాబు, ఇమ్మిడివరప్పాడు సర్పంచ్ రేలంగి దుర్గారావు, మాజీ సర్పంచ్ పరమట శరత్ బాబు, మాజీ ఎంపీటీసీ కైరం సత్తిబాబు, టీడీపీ గ్రామ కమిటీ నంద్యాల దొరబాబు, ఉప సర్పంచ్ గుత్తాల సత్యనారాయణ, సొసైటీ డైరెక్టర్ గుమ్మళ్ళ సురేష్, కైరం రాము, రంకిరెడ్డి శ్రీను, వై ఎస్ ఆర్ సి పి గ్రామ కమిటీ పరమట శ్రీను, పంచాయతీ కార్యదర్శి సాధనాల విజయ దుర్గ, పాలకవర్గ సభ్యులు, పంచాయతీ సిబ్బంది,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విజయ్ కుమార్ కి స్వాగతం పలికిన జనసేన నాయకులు



**అమలాపురం రూరల్, పెన్ పవర్ ఆగస్టు20:**ఎస్సీకార్పొరేషన్ చైర్మన్ శ్రీ పెదపూడి విజయ్ కుమార్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లో పర్యటనకు వచ్చిన సందర్భంగా అమలాపురం లో స్వాగతం పలికిన జనసేన నాయకులు. రైతు నాయకులు అయితా బత్తుల ఉమామహేశ్వరరావు, కల్వకొలను తాతాజీ. గోపవరం సొసైటీ అధ్యక్షులు సాక రాంబాబు, ఇసుక పట్ల రఘు బాబు., అమలాపురం మార్కెటింగ్ కమిటీ ఉపాధ్యక్షులు పరమట చిట్టిబాబు. నల్లాశ్రీధర్. కోనసీమ రైతులుపాల్గొన్నారు

## వాడపల్లి వెంకటేశ్వర స్వామి హుండీల లెక్కింపు







**చందన వెంకటేశ్వర స్వామి ఆదాయం 1.42 కోట్ల రూపాయలు,**

**ఆత్రేయపురం పెన్ పవర్ ఆగస్టు 20:**డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలోని కోనసీమ తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి, శ్రీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయ హుండీల నుండి 1,19,58,204ల నగదు, అన్నప్రసాదం హుండీల నుండి రూ.22,58,603లు లభించాయి. మొత్తం 28 రోజులకు గాను మొత్తం.1,42,16,807ల ఆదాయం వచ్చినట్లు దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు తెలిపారు.ఆదాయంతో పాటు భక్తులు సమర్పించిన 23 గ్రాముల బంగారం, 670 గ్రాముల వెండి, 10 దేశాలకు చెందిన 46 విదేశీ కరెన్సీ నోట్లు కూడా లభించాయని ఆయన వివరించారు.హుండీ లెక్కింపు కార్యక్రమానికి పర్యవేక్షణాధికారిగా అమలాపురం దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ వి. సత్యనారాయణ వ్యవహరించగా, తనిఖీదారులుగా టీవీఎస్ ఆర్ ప్రసాద్, డి. సతీష్ కుమార్, గోపాలపురం గ్రూప్-3 దేవాలయాల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అర్చక స్వాములు, గ్రామ పెద్దలు, శ్రీవారి సేవకులు, పత్రికా ప్రతినిధులు, దేవస్థానం సిబ్బంది హుండీ లెక్కింపులో భాగస్వాములయ్యారు.

## విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులకు ఉపకార వేతనాలు

**- దరఖాస్తు చేసుకోవాలని సూచన**

**కాకినాడ, పెన్ పవర్, ఆగస్టు 20:**జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులకు 2025-2026 విద్యా సంవత్సరానికి గాను ఉపకార వేతనాలు అందించనున్నట్లు విభిన్న ప్రతిభా వంతుల,హిజ్రాల మరియు వయోవృద్ధుల సంక్షేమశాఖ జిల్లా సహాయ సంచాలకులు ఎ.వై. శ్రీనివాస్ తెలిపారు. 9వ,10వ తరగతి చదువుతున్న విద్యార్థులు నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్ (%ట్ట్రజూం://ఎష్ట్రశీశ్రీఖతీంష్ట్రఱఅజూం.ష్ట్రశీజ.ఱఅ%) ద్వారా ఆగస్టు 31లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే ఇంటర్, డిప్లొమా, డిగ్రీ, పీజీ చదువుతున్న విద్యార్థులు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ మరియు టాప్ క్లాస్ ఎడ్యుకేషన్ స్కాలర్‌షిప్లకు అక్టోబర్ 31లోపు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం ఫోన్ నంబర్: 0884-2352303 ను సంప్రదించాలని సహాయ సంచాలకులు సూచించారు.

## తక్షణమే బోరు మోటారును ఏర్పాటు చేయించిన సర్పంచ్ పరశురామారావు





**తాళ్ళపూడి, పెన్ పవర్, ఆగస్ట్ 20:**వేగేశ్వరపురం గ్రామ పంచాయతీ పరిధిలో గల స్థానిక అరుంధతి పేటలో ఉన్న మంచినీటి బోరు మోటారు మంగళవారం పాడవడం జరిగింది. విషయాన్ని గ్రామ సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావుకి తెలియజేయగా, తక్షణమే స్పందించి దాన్ని బాగు చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేసినారు. బోరు మోటారు పాడయిన 24 గంటల్లోనే బాగు చేయించి, బాగు చేయించిన బోరు మోటారును ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో వేగేశ్వరపురం గ్రామ ప్రజలు సర్పంచ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాయపాటి లక్ష్మణరావు, పంచాయతీ సెక్రెటరీ ఉబా నందిరాజు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేవీపట్నం పోలీసుల వేగవంతమైన స్పందన..

- కుటుంబ కలహం తరువాత ఇల్లు విడిచిన యువకుడు..
- 112 కాల్ అందుకున్న వెంటనే శోధన..
- ప్రదీప్‌ను గుర్తించి కుటుంబానికి అప్పగించిన పోలీసులు...
- స్థానికంగా పోలీసుల చర్యలకు ప్రశంసలు...



**దేవీపట్నం,పెన్ పవర్,ఆగస్టు20:**దేవీపట్నం మండలంలోని ఇందకురుపేట గ్రామంలో కుటుంబ కలహం ఒక చిన్న కలకలాన్ని రేపింది.గ్రామానికి చెందిన కామిసెట్టి ప్రదీప్ తన కుటుంబ సభ్యులతో తగాదా ఏర్పడడంతో,వారికి తెలియజేయకుండా ఇంటి నుండి బయటకు వెళ్లిపోయాడు.ప్రదీప్ కనిపించకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు 112 ఎమర్జెన్సీ నంబర్‌కు ఫోన్ చేసి సహాయం కోరారు.సూచన అందుకున్న వెంటనే దేవీపట్నం పోలీసులు వేగంగా రంగంలోకి దిగి శోధన చేపట్టామని ఎస్సై షరీఫ్ అన్నారు.తక్కువ సమయంలోనే ప్రదీప్‌ను గుర్తించి,అతన్ని సురక్షితంగా తీసుకువచ్చి కుటుంబ సభ్యుల వద్దకు అప్పగించారు.ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు సందేశమిస్తూ కుటుంబ కలహాలను హింసాత్మకంగా మలచకుండా శాంతియుత పద్ధతుల్లో పరిష్కరించుకోవాలని,అవసరమైతే పోలీసు సహాయాన్ని పొందాలని దేవీపట్నం ఎస్సై షరీఫ్ సూచించారు.

## కాకినాడలో అండర్-22 జిల్లా స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు

**కాకినాడ, పెన్ పవర్, ఆగస్టు 20:**జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని అమరావతి చాంపియన్‌షిప్ కప్ క్రీడలలో భాగంగా అండర్-22 వయస్సు గల పురుషులు %ఱ% మహిళల జిల్లా స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలను కాకినాడ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక క్రీడా ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి బి. శ్రీనివాస కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల 21న మధ్యాహ్నం 3.00 గంటలకు హాజరుకావాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. అభ్యర్థులు తమతో పాటు తీసుకురావాల్సిన పత్రాలు: 1. పుట్టినతేది ధృవపత్రం (పంచాయతీ/మున్సిపాలిటీ/కార్పోరేషన్ జారీ చేసినది, 22 సంవత్సరాల లోపు వయసు గలవారికి మాత్రమే అర్హత)

2. ఆధార్ కార్డు (స్థానిక జిల్లా గుర్తింపు కోసం)
3. రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు
4. ఈ పోటీలకు కాకినాడ జిల్లా మొత్తంమీద ఆసక్తి గల ప్రతిభావంతులైన క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించవచ్చని జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి తెలిపారు.

# సుపరిపాలనలో తొలి అడుగు సక్సెస్





- ఏడాది పాలనలోనే ప్రజా మన్ననలు పొందాం
- ఇదే స్ఫూర్తితో ముందు కెళదాం..
- ప్రజలతో మమేకమవుదాం
- పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసిన టిడిపి సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, గన్ని కృష్ణ

**రామచంద్రపురం, పెన్ పవర్,ఆగస్టు 20** : కూటమి ప్రభుత్వం విజయవంతంగా ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపథ్యాన్ని పురస్కరించుకొని చేపట్టిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం విజయవంతం అయ్యిందని, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తు కాలంలోనూ పార్టీ శ్రేణులు ఐక్యంగా ముందుకు సాగాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ లు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. బుధవారం రామచంద్రపురంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఇరువురు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. తొలుత తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ కూటమి పార్టీ పట్ల ప్రజలునమ్మకం, విశ్వాసంతో ఓట్లు వేసి గెలిపించారని, వారి నమ్మకం వమ్ము కాకుండా అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే హామీలన్నీ అమలు చేసి ప్రజల ఆశీస్సులు పొందామన్నారు. స్వర్ణాంధ్ర సృష్టికర్త, అనుభవశాలి అయిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, అభివృద్ధి ధ్యేయంగా రేయింబవళ్లు పనిచేస్తూ ప్రజా రంజక పాలన అందిస్తున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలు కూటమి పాలన పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారన్నారు. ఇదే ఉత్సాహంతో ఆయా మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, క్లస్టర్,బూత్ ఇన్చార్జులు కూటమి ప్రభుత్వ%శీ% చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ, వైసీపీ చేస్తున్న అబద్ధపు ప్రచారాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని అన్ని కొత్త కమిటీలను పరిశీలకుల ఆధ్వర్యంలో విజయవంతంగా నియమించామన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామచంద్రపురం నియోజవర్గ పరిశీలకులు గన్ని కృష్ణ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం చేయలేని అభివృద్ధి, సంక్షేమం ఏడాది కాలంలోనే చేసి చూపించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేని వైసీపీ నాయకులు ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో గాడి తప్పిన ఆర్థిక పరిస్థితిని సరిచేసి సుపరి పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వం పట్ల అన్ని వర్గాల ప్రజలు మెండైన సంతోషంతో ఉన్నరన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు తెచ్చేందుకు, నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు, ఆయా మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, క్లస్టర్, బూత్ ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకన్న అన్నదాన భవన నిర్మాణానికి దాతృత్వం



**ఆత్రేయపురం పెన్ పవర్ ఆగస్టు 20:**కోనసీమ తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో నూతనంగా నిర్మాణం జరుగుతున్న శ్రీవకుళ మాత అన్నదాన భవనానికి భక్తులు విశేషంగా దాతృత్వం చేస్తున్నారు. బుధవారం రావులపాలెం గ్రామానికి చెందిన కె.ఎస్.ఆర్. ఇన్ఫ్రా వారు, కొవ్వూరి సుబ్బారెడ్డి %-% లక్ష్మి దివ్య దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి రూ.1,00,001/- విరాళం అందజేశారు.

ఆలయ అర్చకులు వారికి వేదమంత్రాలతో ఆశీర్వచనం చేసి, స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు.

ఆలయ అభివృద్ధికి భక్తులు ముందుకు వస్తున్న తీరు సంతోషకరమని, అన్నదాన భవనం త్వరలోనే భక్తుల సేవలోకి రానుందని దేవస్థాన అధికారులు పేర్కొన్నారు.

## మొల్లేరులో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 20:**భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ పార్టీ రంపచోడవరం నియోజకవర్గం నాయకులు గొంప కొండబాబు యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, అభిమానులు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రధానిగా రాజీవ్ గాంధీ దేశ ప్రజలకు విశేష సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## రోడ్లపై చేరిన గోదావరి నీటి వరద







**ఎటపాక ,పెన్ పవర్, ఆగస్టు 20:**అల్లూరి జిల్లా ఎటపాక మండల పరిధిలోని నెల్లిపాక టు విరాయగూడం, భద్రాచలం టు కూనవరం వెళ్లే మురుమూరు గ్రామాల రహదారులపై గోదావరి వరద నీరు చేరడంతో రవాణా రాకపోకలకు అంతరాయం ఏర్పడింది, ఈ గోదావరి వరదల ఎగపోటుతో లోతట్టు ప్రాంతాలు జలమయం అవుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎవరు కూడా అధైర్యపడవద్దు 24 లి 7 అధికారులు అన్నివేళలా అందుబాటులో ఉంటారని ఎటపాక మండల ఎమ్మార్వో కారం.

సుబ్బారావు, ఎంపీడీవో ప్రేమ్ సాగర్ తెలిపారు, ఇందులో భాగంగా వీరయగూడెం మరియు మురుమూరు గ్రామ లోతట్టు గ్రామాలను పర్యవేక్షించారు, ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయాల ప్రక్షాళన తప్పనిసరి

**-లోపించిన పర్యవేక్షణ, సిబ్బంది ఇష్టారాజ్యం**

**ఏలూరు ఆగస్టు 20 పెన్ పవర్:** ప్రజలు ఎక్కడికి తిరిగే పని లేకుండా సుపరిపాలన వ్యవస్థను గ్రామస్థాయిలోకే చేస్తున్నామని గత వైకాపా ప్రభుత్వం ఆర్భాటంగా గ్రామ సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టింది. ఉపాధి హామీ నిధు నిధులతో ఎక్కడికక్కడే శాశ్వత భవనాలు నిర్మిస్తున్నామని ఒక్కో గ్రామ సచివాలయంలో 5 నుండి 12 మంది వరకు సిబ్బందిని నియమించింది ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇతరత్రా కార్యక్రమాలన్నీ వీటి ద్వారానే కొనసాగుతూ వస్తున్నాయి ప్రస్తుతం గ్రామ సచివాలయాలపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించడం సిబ్బంది ఇష్టానుసారం వ్యవహరిస్తుండడంతో ప్రభుత్వం గొప్పలు ప్రజలకు తిప్పలు మిగిలాయి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు నెలల తర్వాత సిబ్బందిని బదిలీ చేసిన నేపథ్యంలో పూర్తిగా వీటిని గాడిలో పెట్టేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది.




-పెదపాడు మండలంలో ఏపూరి తోట గూడెం పెదవేగి మండలం న్యాయంపల్లి సచివాలయాల్లో డిజిటల్ అసిస్టెంట్లు వెటర్నరీ సెలవుల్లో ఉన్నారు. అక్కడ పరిసర సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లు ఇన్చార్జులుగా పనిచేస్తున్నారు

-నియోజకవర్గ కేంద్రమైన దెందులూరు తో సహా మేజర్ పంచాయతీలోని గ్రామ సచివాలయాల్లో సిబ్బంది సక్రమంగా విధులకు హాజరు కాకపోవడం, ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని అనేక ఫిర్యాదులు వస్తున్నాయి.

-ఇటీవల నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమానికి సంబంధించి ఇంటింటి సర్వే ద్వారా రిజిస్ట్రేషన్లు చేయమని ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. కానీ సిబ్బంది అందుబాటులో ఉన్న డేటా ప్రకారం సంబంధిత వ్యక్తుల ప్రమేయం లేకుండా రిజిస్ట్రేషన్లు చేసేసారు దీంతో వారికి ధ్రువీకరణ పత్రాలు రావడం గమనార్హం.

-శాశ్వత భవనాలు నిర్మించిన కొన్నిచోట్ల గదులు నిరుపయోగంగా మారిపోయాయి. కొన్నిచోట్ల సామగ్రి నిల్వ కేంద్రాలుగా తయారయ్యాయి వీఆర్వోలు, సర్వేయర్లు ఉండాల్సిన గదుల్లో దీపాలు, చెత్త బుట్టలు నిల్వ చేస్తుండగా సమావేశ మందిరాలు సందర్శకుల గదులకు తాళాలు వేసే ఉంటున్నాయి

గ్రామ సచివాలయాలకు సంబంధిత కార్యదర్శులు ఎంపీడీవోలు పర్యవేక్షించే అధికారం ఉంది. కానీ రెండు మూడు పంచాయతీలకు ఒకే కార్యదర్శి ఉండడం ఎంపీడీవోలకు వివిధ రకాల వత్తిళ్లు ఉండడంతో దృష్టి పెట్టడం లేదు. ఇక డి ఎల్ పి ఓ లు డిపిఓలు ఇదంతా గ్రామ వార్డు సచివాలయ శాఖకు సంబంధించిన వ్యవహారమని పట్టించుకోవడం లేదు ఇప్పటికైనా ఉన్నతాధికారులు గ్రామ సచివాలయాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రజలు కోరుతున్నారు.

## సంస్కృతి సంప్రదాయాలు పాటించాలి





**గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 20:**గిరిజన సంస్కృతి సాంప్రదాయం సనాతన ధర్మాలను గిరిజన యువత తప్పనిసరిగా పాటించాలని ఆంధ్ర వనవాసి కళ్యాణ ఆశ్రమం చికిత్స ప్రముఖ డాక్టర్ డి శ్రీనివాసరావు సూచించారు. బుధవారం మండలంలోని మోహనాపురంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలురు ఉన్నత పాఠశాలలో ఆంధ్ర వనవాసి కళ్యాణ ఆశ్రమం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్ వి వి సత్యనారాయణ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ,వేడి నీరు త్రాగాలని, దోమతెరలు వాడాలని, చెట్లను నాటాలని సూచించారు. రంపచోడవరం డివిజన్లో ఏ గ్రామంలోనైనా వైద్య శిబిరం అవసరమైన వారు ఆంధ్ర వనవాసి కళ్యాణ ఆశ్రమం జిల్లా అధ్యక్షులు కాటంరెడ్డిని సంప్రదించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా 169 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ వార్డెన్ వీరప్ప దొర ,ఆంధ్ర వనవాసి కళ్యాణ ఆశ్రమం ప్రతినిధులు పాల్గొన్నారు.

## కుమారస్వామి ని పరామర్శించిన పినిపే శ్రీకాంత్




**అల్లవరం, పెన్ పవర్, ఆగస్టు 20:** ఓడలరేవు గ్రామ వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు మధుర కుమారస్వామి రెండు మోకాళ్ళు శాస్త్ర చికిత్స చేయించుకుని స్వగృహం వద్ద విశ్రాంతి తీసుకుంటున్న కుమార్ స్వామి ని అమలాపురం వైఎస్ఆర్సిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ పరామర్శించరు మండల పార్టీ అధ్యక్షులు కొనుకు బాపూజీ , ఎంపీపీ ఇళ్ల శేషారావు కుమారస్వామి ని బుధవారం పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితులను, యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో మల్లాడి ఉమా మహేశ్వరరావు. పెచేట్టి బాబ్జీ మల్లాడి భాను. పెచ్చెట్టి నరసింహ రాజు,చిలకలపూడి,యేసుబాబు ,పాలేపు లక్ష్మణ్ , దడాల రాజశేఖర్ ,దండుప్రోలు రాంబాబు,తాతయ్య,మధుర శేఖర్ బొంతు షణ్ముఖ. నల్లి ఏడుకొండలు,ఆయన్ని పరామర్శించిన వారిలో ఉన్నారు.

## మండల పరిషత్ సమావేశంలో వాడి వేడి చర్చ



**కపిలేశ్వరపురం, పెన్ పవర్, ఆగస్టు 20:**స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం వాడి వేడిగా సాగింది. ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండపేట నియోజకవర్గ ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ఎక్స్ అఫీసియో సభ్యునిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో మండపేట నియోజక వర్గాన్ని కోనసీమ జిల్లా నుండి వేరు చేసి రాజమహేంద్రవరం కేంద్రంగా ఉన్న తూర్పు గోదావరి జిల్లాలో కలపాలన్న తీర్మానాన్ని పార్టీల రహితంగా ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం మండలాభివృద్ధి నిధుల కేటాయింపుపై తీవ్ర చర్చ చోటుచేసుకుంది. గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో జనసేన, టీడీపీ ఎంపీటీసీలు గెలిచిన గ్రామాలకు నిధులు కేటాయింపులో వివక్ష చూపారని పడమరఖండ్రిగ గ్రామ పి.ఏ.సి.ఎస్. చైర్మన్ పుత్సల శ్రీనివాస్ ఆరోపించారు. 2019-2024 మధ్య ఏ గ్రామానికి ఎన్ని నిధులు కేటాయించారో బహిర్గతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రోటోకాల్ అంశం కూడా సమావేశంలో చర్చకు వచ్చింది. కపిలేశ్వరపురం సర్పంచ్ శాకా శ్రీనివాస్, "ఎంఎల్సీకి సమావేశ ఆహ్వానం ఇవ్వాల్సిన నిబంధన ఉందా?" అని ఎంపీడీవో రాజేంద్ర ప్రసాద్‌ను ప్రశ్నించగా, ఎమ్మెల్యే వేగుళ్ల "ప్రోటోకాల్ నిబంధనలు ఎంపీడీవో వద్ద ఉన్నాయి, వాటిని పరిశీలించండి" అని సూచించారు. ఎంపీపీ భర్త సమావేశంలో పాల్గొనడంపై ఎమ్మెల్యే అభ్యంతరం వ్యక్తం చేయగా, ఎంపీపీ సత్యవేణి "నా భర్త ఒక్కరే కాదు, చాలా మంది మహిళా ప్రజాప్రతినిధుల భర్తలు హాజరయ్యారు" అని సమాధానమిచ్చారు. ఎమ్మెల్యే "ప్రజాప్రతినిధులు కాని వారు సమావేశం నుండి వెళ్లాలి" అని విజ్ఞప్తి చేశారు. అలాగే నిడసనమెట్ట చెరువు ఆక్రమణలు తొలగించాలని జడ్పీటీసీ సభ్యుడు పుట్టపూడి అబ్బు డిమాండ్ చేయగా, మొత్తం చెరువుకు సర్వే చేసి ఆక్రమణలు తొలగించాలని తహసీల్దార్ శ్రీనివాస్‌కు ఎమ్మెల్యే వేగుళ్ల ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో మండల స్థాయి ఎంపీటీసీ సభ్యులు, గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, పి.ఏ.సి.ఎస్. చైర్మన్లు పాల్గొన్నారు.

# వినాయక చవితి ప్రశాంతంగా జరిగేలా చర్యలు






**జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్**

**అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 20:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఈనెల 27 నుంచి సెప్టెంబర్ 05 వరకు జరిగే 2025 వినాయక చవితి ఉత్సవాలు.ప్రశాంత వాతావరణంలో ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టాలకు తావులేకుండా కాలుష్య రహితంగా మట్టి విగ్రహాలతో జరుపుకు నేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లో వినాయకచవితి ఉత్సవాలు నిమజ్జన కార్య క్రమాల నిర్వహణపై జిల్లా కలెక్టర్అధ్యక్షతనరెవెన్యూ, మున్సిపల్, పోలీస్, కాలు ష్య నియంత్రణ, వైద్య ఆరోగ్యం, అగ్నిమాపక, పంచాయతీ, మత్స్యశాఖ, గణేశ్ ఉత్సవ సమితి కమి టీ సభ్యులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వినాయక మండపాలు ఏర్పాటు, విగ్రహాల ప్రతిష్ట వినాయక నిమజ్జనం సందర్భంగా వివిధ ఘాట్ల వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై శాఖల వారీగా సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27న వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను కాలుష్య రహితంగా నిర్వ హించుకునేలా అధికారు లందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాలో గణేష్ ఉత్సవాలు, నిమజ్జన వేడు కలను విజయవంతం చేయాలన్నారు.వినాయక చవితి ఉత్సవాలను పర్యావరణానికి హాని కలవకుండా మట్టి విగ్రహాలు బాణాసంచా నిర్వహణ సమర్థ ఏర్పాట్లు నడుమ శాంతియుతంగా జరుపు కునేలా జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ఉత్సవ కమిటీలు, నిర్వహణ సంఘాల వారిచే సమా వేశాలు ఏర్పాటు చేయాలన్నారు. మట్టితో చేసిన విగ్రహాలను ప్రతిష్టించేలా ఉత్సవ కమిటీలు ప్రజలకు విస్తృత అవగాహన కల్పిం చాలని ఆయన సూచించా రు. నవరాత్రులకు గణేశ్ మందిరాలు, విగ్రహాలను రోడ్లపై రాకపోకలకు ఇబ్బంది లేకుండా ప్రతిష్టించేలా చర్యలు చేపట్టాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో గణేష్ మందిరాలు ఏర్పాటుకు రెవెన్యూ, పోలీస్, స్థానిక సంస్థలు, విద్యుత్, అగ్ని మాపక శాఖలో నుంచి అనుమతి తప్పనిసరన్నారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా చూడాలని,సాధ్యమైనంతవరకు శబ్ద కాలుష్యం,జల, వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు అధికారులు చర్యలు తీసు కోవాలని ఆయన సూచించారు. గణేష్ ఉత్సవ మందిరాల వద్ద సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. వినాయక చవితి ఉత్సవాలు, అనంతరం నిమజ్జన కార్యక్రమా ల్లో ఎటువంటి అవాంఛిత సంఘటనలు చోటు చేసు కోకుండా అధికారులు అప్రమత్తతో వ్యవహరించాలన్నారు .ఘాట్ల వద్ద స్టేజ్, తాగునీరు, విద్యుత్తు, బారికేడి%శీ%గ్, హైడ్రాలిక్ క్రేన్లు, ఎల్ డి లైటింగ్, ఫ్లడ్ ల్కెట్లు, పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టం, స్టేజీ నిర్మాణాలు మొదలైన ఏర్పాట్లను చేయాలని తెలిపారు.విగ్రహాల తయారీలో రసాయన రంగులకు బదులుగా బంకమట్టి, సహజ రంగులను ఉపయోగించేలా ఏర్పా ట్లు చేయాలని ఉత్సవ కమిటీలకు సూచించాలన్నారు. బంకమట్టితో చేసిన గణపతి విగ్రహాలను ప్రతి ష్టించడానికి ప్రచారం గావిం చాలన్నారు..ప్రభుత్వ ప్రదేశాలలో ఏర్పాటు చేసే గణేష్ మండపాలను సంబంధిత శాఖల నుండి అవసరమైన అనుమతులు పొందిన తర్వాతే ఏర్పాటు చేయాలన్నారు .భద్రత కోసం ఈ మండపాల వద్ద ఉత్సవ కమిటీ తగినంత మంది భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు .వాయు కాలుష్యం సంభవించే అవకాశం ఉన్నందున, ప్లాస్టిక్ ప్లేట్లు, ప్లాస్టిక్ స్పూన్లుకు బదులు గా అరటి ఆకులను వాడాలని గణేష్ మందిరాల వద్ద ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని నియంత్రించేందుకు చర్యలు,చేపట్టాలన్నారు..నిమజ్జన రోజుల్లో ఊరేగింపుల కోసం, వారు ఏ రోడ్ల గుండా వెళతారో సంబంధిత పోలీసు శాఖ నుండి ముందుగానే అనుమతి తీసుకోవాలన్నారు.



నిమజ్జనం కోసం ఎంపిక చేసిన ప్రాంతం రూట్లలో ఊరేగింపు జరిగేలా చూసు కోవాలన్నారు.నిమజ్జన పాయింట్ వద్ద ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని జిల్లా మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు.కోనసీమ జిల్లాలలో వినాయక మందిరాలను ఏర్పాటు చేసేందుకు సింగిల్ విండో సిస్టం అనుమతులు మంజూరు చేయాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ బి కృష్ణారావు ప్రసంగిస్తూ వినాయక చవితి రోజున సుమారుగా 30 వేల మంది యాత్రికులు అయినవిల్లి వినాయక ఆలయాన్ని సందర్శిస్తారని, స్వామి దర్శనం కోసం 'క్యూ' లైన్లు, పాలు, భోజనం వంటి అన్ని అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలన్నారువినాయక చవితి రోజున రద్దీని నియంత్రించడానికి వన్ వే ట్రాఫిక్ ను ప్రకటించాలన్నారు.గణేష్ విగ్రహం నిర్మించిన దేవాలయాలు, మండపాల వద్ద పారిశుధ్యం ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా సముచితంగా నిర్వహించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, గత సంవ త్సరాలుగా తలెత్తిన సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు అంతరాయం కలగకుండా దిద్దుబాటు చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషా%శీ%తి, డిఆర్ఓ కొత్త మాధవి అయినవిల్లి దేవాలయం ఈవో భవాని జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ప్రైవేటీకరణ పై ఉద్యమానికి వైసీపీ సిద్ధం





**జిల్లా వైసీపీ అధ్యక్షులు కె.కె రాజు**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఆగస్టు 20** :విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేస్తున్న కూటమి ప్రభుత్వం చర్యలను అడ్డుకొని వేలాది కార్మిక కుటుంభాలకు అండగా నిలవాలని కోరుతూ బుధవారం సాయంత్రం విశాఖ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విశాఖపట్నం జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు కె.కె రాజు గారినిలి గాజువాక నియోజకవర్గ సమన్వయకర్ తిప్పల దేవన్ రెడ్డితోలి కలిసి వినతి పత్రం సమర్పించారు..ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ

విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ అంశం మన అందరికీ తెలిసినదే.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు.. ఉక్కు కార్మికులు జీతాలుకు ఎటువంటి ఇబ్బం ది లేకుండా సుమారుగా 12వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు రోజువారి విధులు నిర్వహించేవారని వైసీపీ ప్రభుత్వం మారి కూటమి ప్రభుత్వం అధి కారంలోకి వచ్చిన తరువాత ఉక్కు కార్మికుల హెచ్.ఆర్ ఇన్సెంటు లీవ్ అండ్ కాస్మెంట్ తొల గింపు, విద్యుత్ చార్జీల పెంపు, తదితర కార్మికు ల సంక్షేమంపై అనేక కోతలు విధించడమే కాకుం డా వి.ఆర్.ఎస్ పేరుతో అనేకమంది కార్మికు లను తొలగిస్తూ మరల సెకండ్ వి.ఆర్.ఎస్ ను ప్రకటించడం జరిగిందని అన్నారు. అంతేకాకుం డా శాశ్వత ఉపాధి పొందుతున్న కాంటాక్ట్ కార్మికులను ఇప్పటికీ సుమారు నాలుగువేల మంది పైచిలుకు కార్మికులను తొలగించడం జరిగిందని మరి కొంతమందిని ఇంకా తొలగిస్తాం అని నేరుగానే ప్రభుత్వాలు చెబుతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు స్టీల్ ప్లాంట్ పరిశ్రమకు భూములు ఇచ్చిన నిర్వాసితులకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజల ప్రియతమ నేత డాక్టర్ వై.యస్ రాజశేఖర రెడ్డి గారు స్థానిక నిర్వాసితులకు 50% శాశ్వత ఉపాధి కల్పించిన సంగతి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని అన్నారు ఆరోజు జిల్లా డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారులు నేరుగా యాజమా న్యంతో మాట్లాడి శాశ్వత ఉపాధి అవకాశం కల్పించారు కానీ ఇప్పుడు వారిని కూడా తొలగించడం ఆశ్చర్యం కలిగిస్తుంది అని వాపోయారు అంతేకాకుండా తొలగించిన కాంట్రాక్ట్ కార్మికుల స్థానాల్లో ఇతర రాష్ట్రాల నుంచి తీసుకువచ్చి కాంట్రాక్ట్ కార్మికులను కొనసాగించడం మరింత ఆశ్చర్యానికి గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు కావున ఈ విషయాన్ని మన పార్టీ అధ్యక్షులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి విశాఖ ఉక్కు కార్మికులకు కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం జరిగే విధంగా కృషి చేయవలసిందిగా కోరుతున్నామని అన్నారు.యూనియన్ నాయకులతో కె.కె రాజు మాట్లాడుతూ నాడు వైసీపీ ప్రభుత్వంలో స్టీల్ ప్లాంట్ ప్రవేటికరణ చేయాలని కేంద్రలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రయత్నం చేసినప్పటికీ వై.యస్ జగన్మోహన్ రెడ్డి గారు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా కాపాడారని గుర్తు చేశారు.విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం వెనక్కి తీసుకోకపోతే కార్మిక సంఘాలు ప్రజలతో కలిసి "విశాఖ ఉక్కు – ఆంధ్రుల హక్కు" నినాదంతో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున ఉద్యమిస్తామని అన్నారు.

ఈసమావేశంలో వైఎస్ఆర్ స్టీల్ ఎంప్లాయిస్ కాంగ్రెస్ యూనియన్ అధ్యక్షులు కర్రి నాయు డు, ప్రధాన కార్యదర్శి డి వి రమణ, వైఎస్ఆర్ స్టీల్ ఎంప్లాయిస్ కాంగ్రెస్ యూనియన్ నాయ కులు,ట్రేడ్ యూనియన్ జోనల్ విభాగ అధ్యక్షులు పీ.వీ సురేష్,ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాయపురెడ్డి అనిల్ కుమార్ ,వైస్ ప్రెసిడెంట్ చెన్న జానకిరామ్, ప్రధాన కార్యదర్శి అల్లు శంకరరావు,ద్రోణం రాజు శ్రీవత్సవ తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి లో కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభ

**కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపా రాణి రాక**

**వైసిపి మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీలో చేరిక**

**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 21 :-** చింతపల్లిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వంతల సుబ్బారావు, కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి ఆధ్వర్యంలో బహిరంగ సభ జరిగింది

ఏజెన్సీప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం తిరిగి సాధించాలంటే వంతల సుబ్బారావు నాయకత్వం కీలకమని మాజీ కేంద్ర మంత్రి డా. కిల్లి కృపారాణి స్పష్టం చేశారు. బుధవారం చింతపల్లి మండల కేంద్రంలో హనుమాన్ జంక్షన్ నుండి పాత బస్టాండ్ వరకు గిరిజన దింసానృత్యాలతో భారీ ర్యాలీతో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద పూలమాలవేసి నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు బహిరంగ సభలో ఆమె పాల్గొని మాట్లాడుతూ . దొంగ ఓట్లతో గెలిచి పరిపాలన చేస్తున్న బిజెపి కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి లేదని ఎద్దేవ చేశారు స్థానికప్రజలుఉత్సాహంగా తరలివచ్చారు. అనంతరం జరిగిన సభలో కాంగ్రెస్ పార్టీ ఆల్ఇండియా, ఏపీ పీసీసీ కార్యనిర్వాహక మాజీ అధ్యక్షురాలు సుంకరి పద్మశ్రీ, ఒడిశా మాజీ గిరిజన సంక్షేమ మంత్రి జయరాం పాంగి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కృపారాణి మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలోనే గిరిజన గ్రామాలకు విద్య, వైద్యం, రహదారి, పాఠశాలలు, కళాశాలలు వంటి మౌలిక వసతులు లభించాయి. కానీ గత వైకాపా ప్రభుత్వం ఎస్సీ%-%ఎస్టీ ఉప ప్రణాళికను రద్దు చేయడం వల్ల గిరిజన ప్రాంతానికి రావలసిన నిధులు దారి మళ్లాయి అని ఆరోపించారు. జీవో నంబర్%-%3 రద్దు చేయడం వల్ల గిరిజన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు దూరమయ్యాయని పేర్కొన్నారు. వెంటనే ప్రత్యామ్నాయ జీవో విడుదల చేసి యువతకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. బాక్సైట్ నిక్షేపాలపై గత ప్రభుత్వం కన్నేసిందని, గిరిజన ప్రాంత వనరులను తరలించడం సమంజసం కాదని కృపారాణి విమర్శించారు. ఈ సందర్భంగా వైసిపి చింతపల్లి మాజీ ఎంపీపీ వంతల బాబురావు, వివిధ మండలాలకు చెందిన సుమారు 150 మంది వైసీపీ నాయకులు కాంగ్రెస్లో చేరడం సభలో విశేష ఆకర్షణగా నిలిచింది.

కార్యక్రమంలో కడప మాజీ డిసిసి అధ్యక్షుడు జి.శ్రీరాములు, విజయనగరం మాజీ డిసిసి అధ్యక్షుడు రమేష్కుమార్, శ్రీకాకుళం మాజీ డిసిసి అధ్యక్షుడు జీవి కేశవరావు, పాలకొల్లు నియోజకవర్గ ఇన్ఛార్జి షేక్ మహమ్మద్ జానీ, కాంగ్రెస్ నేతలు కిల్లి రామ్మోహన్రావు, కొర్ర చిరంజీవి, మర్రి గురుమూర్తి, శాంతమ్మ, మొట్టడం బాలరాజు, గేమ్మెలి బొజ్జన్న, వంతల శ్రీను, పాంగి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## టెక్నాలజీకి ఆద్యులు రాజీవ్. కామన ఆద్వర్యంలో జయంతి వేడుకలు.



**మండపేట. పెన్ పవర్.ఆగస్టు 20 :**దేశంలో సాంకేతిక విప్లవానికి దివంగత రాజీవ్ గాంధీ అధ్యులని అన్నారు.

భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 82వ జయంతి సందర్భంగా మండపేట నియోజకవర్గంలో పలుచోట్ల బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్ కామన ప్రభాకరరావు నేతృత్వంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కామన రాజీవ్ గాంధీ విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కామన మాట్లాడుతు అతిచిన్న వయస్సు లో ప్రధాన మంత్రి అయిన నాయకుడు ఒక్క రాజీవ్ గాంధీ మాత్రమే నని పేర్కొన్నారు. యువత కు 18 సంవత్సరం లకే ఓటు హక్కును కల్పించిన ఘనత రాజీవ్ గాంధీ దే నని కొనియాడారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ని అభివృద్ధి చేసి ప్రతి గ్రామం లో ఇంటర్నెట్ సదుపాయం ను కలుగజేసి ,ప్రతి వ్యక్తి చేతిలో మొబైల్ ఫోన్ ఉన్నదంటే అది రాజీవ్ కృషి అని పేర్కొన్నారు.దేశ సమైక్యత, సమగ్రతల కోసం, ప్రతి ఒక్కరు కృషి చేస్తామని కామన ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు పాడిసెట్టి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మగ్గం రాజు,పార్టీ నాయకులు పర్వతిన వీర వెంకట సత్యనారాయణ, గంద్రోతుల రామచంద్రరావు,మేకా జగద్గురు,రామిశెట్టి సరయ్య, ముగ్గుళ్ల బ్రహ్మయ్య, కుచ్చు బాబీ,కామన నాగరాజు, వల్లభదాసు చిన్న, ముగ్గుళ్ల శ్రీను, జొన్నడ ప్రసాద్, తేలు సీతారామయ్య, నరెడ్ల సాయి,ఎం.సత్యన్నారాయణ, బండారు వెంకటేష్,వాసిరెడ్డి బాబురావు,కె. వెంకటేశ్వర్లు,జె.కిరణ్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ం

## మలేరియా డెంగ్యూ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి





**అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 20:**దోమ కాటుతో జరిగే నష్టాన్ని గుర్తించడ%శీ%తో పాటుగా కీటక జీవిత వ్యాధుల నియంత్రణలో భాగంగా ప్రతి ఒక్కరూ మలేరియా, డెంగీ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం దుర్గారావు దొర ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో ప్రపంచ దోమల నివారణ దినోత్సవాన్ని ఆడ ఎనాఫిలిస్ దోమ వలన మానవులకి మలేరియా వ్యాధి వ్యాపిస్తుందనే విషయాన్ని కనుగొన్న సర్ రోనాల్డ్ రాస్ చిత్రపటానికి పూలమాలలు అలంకరించి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ 1897లో ఆడ ఎనాఫిలస్ దోమల ద్వారా మలేరియ వ్యాప్తి చెందుతుందని కనుగొని ప్రపంచ మానవాళికి సర్ రోనాల్డ్ రాస్ చేసిన సేవ మరువలేనిదని, 1902 లో ఆయనకు నోబెల్ బహుమతి లభించిందని కొనియాడారు. తదుపరి జిల్లా మలేరియా అధికారి నక్కా వెంక టేశ్వ రరావు మాట్లాడుతూ సర్ రోనాల్డ్ రాస్ కృషి వలన మనం దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అదుపు చేయడానికి చర్యలు చేపట్టగలి గామని, మనం అందరం కూడ దోమల పెంపకాన్ని నివారించి, మన పరిసరాలను శుభ్రంగా ఉంచి, ఆయన కలను సాకరం చేయడానికి కృషి చేయాలని సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం ముమ్మిడివరం అర్బన్ హెల్త్ సెంటర్ నుండి ర్యాలీ నిర్వహించారు.

రోనాల్డ్ రాస్ మలేరియా పరాన్న జీవికి ప్లాస్మోడియం అని పేరు పెట్టారన్నారు. దోమ మనిషిని కుట్టినపుడు మలేరియా పరాన్నజీవి మనిషి శరీరంలోకి ప్రవేశిస్తుందన్నారు. ఈ క్రిమి స్పోరో జాయిట్గా మారుతుందనీ,ఇవి మీరో జాయిట్స్ గా మారి కాలేయం ఎర్రరక్త కణాలలోకి ప్రవేసిస్తాయన్నారు. మీరోజాయిట్స్ దశలో మలేరియా వ్యాధి లక్ష ణాలు కనిపిస్తాయన్నారు

ఆడ ఎనాఫిలిస్ దోమ వలన మానవులకి మలేరియా వ్యాధి వ్యాపిస్తుందనే విషయాన్ని కనుగొన్న సర్ రోనాల్డ్ రాస్ని 1897 ఆగస్టు 20 న కనుగొన్న సందర్భంగా ఆరోజును గుర్తుచే సుకుంటూ ప్రతి సంవత్సరం ఆగష్టు 20న దోమల దినోత్సవం జరుపు కుంటామన్నారు.1897లో బ్రిటీష్ వైద్యుడు సర్ రోనాల్డ్ రాస్ ఆడ అనాఫిలిస్ దోమలు మనుషుల మధ్య మలేరియాను వ్యాపింప జేస్తాయని కనుగొన్న స్మారకార్థం ఆగస్ట్ 20న ప్రపంచ దోమల దినోత్సవం జరుపుకుంటారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యలయ సిబ్బంది, ముమ్మిడివరం అర్బన్ హెల్త్ సెంటర్ సిబ్బంది, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.